www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 40 బుధవారం, జూన్ 24, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ



- క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై చర్చ?

న్యూఢిల్లీ,జూన్ 23 : కేంద్ర మంత్రివర్గ పునర్వ్య వస్థీకరణపై జోరుగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మిగతా2లో...

## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

- పద్మభూషణ్ అందుకున్న నటుడు మమ్ముట్టి
- పద్మశ్రీలు అందుకున్న మురళీమోహన్, రాజేంద్రప్రసాద్
- కార్యక్రమంలో ప్రధాని మోడీ తదితరుల హాజరు



2లో

## రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,జూన్ 23 : ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ మిగతా2లో...

## హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

**కేంద్రమంత్రులతో సిఎం రేవంత్ చర్చలు ఫలప్రదం**

**ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ**

**మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి**



న్యూఢిల్లీ,జూన్ 23 : హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మిగతా2లో...



## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

- గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి

న్యూఢిల్లీ,జూన్ 23 : కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని మిగతా2లో...

## కుంభకోణాల గనిగా సింగరేణి

- ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం
- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు



భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 23 : కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం అవుతోందని, 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితికి చేరుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ ఓబీ టెండర్లలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. సైట్ విజిట్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపి, ఓబీ టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్‌కు పాల్పడ్డారని ఆరోపించారు.

ఈ మొత్తం వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క పాత్ర అత్యంత కీలకమని, ఆయన పర్యవేక్షణలోనే ఈ అక్రమాలు సాగాయని హరీశ్ రావు స్పష్టం చేశారు. మిగతా2లో...



## పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

**స్వచ్ఛ భారత్ మిషలన్ లక్ష్యాలపై కీలక సూచనలు**

**అధికారలుతో అభివృద్ధి, సంక్షేమాలపై మంత్రి సీతక్క సమీక్ష**

హైదరాబాద్,జూన్ 23 : పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై మిగతా2లో...

## ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

● దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి ● తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి ● పప్పధాన్యాలు, నూనెగింజల కొనుగోలుపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి ● మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంస్‌పిపై కొనుగోలు చేయాలి ● తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు ● కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్



న్యూఢిల్లీ,జూన్ 23 : తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మిగతా2లో...

## నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం



● హిందీ మనకు అసవరం లేదు ● తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది ● కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం ● ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన ● ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా ● ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం ● కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం ● అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం

చెన్నై,జూన్ 23 : తమిళనాడు విద్యార్థు ల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ మిగతా2లో...

## కాంగ్రెస్ అవినీతిపై పోరాటం చేస్తాం

● హైదరాబాద్ మెట్రో ట్రైన్ పేరుతో ● రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు? ● రూ.30 వేల కోట్ల మెట్రో రైల్ ● ఆస్తులపై సీఎం కన్ను : కేటీఆర్



మియాపూర్,జూన్ 23 : కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై పోరాటం చేస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పార్టీ నియోజవకర్గ స్థాయి కార్యకర్తల సమావేశం మియాపూర్‌లోని నేరన్ గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైల్ పేరుతో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.30 వేల కోట్ల మెట్రో రైల్ ఆస్తులపై రేవంత్ రెడ్డి కన్ను పడిందన్నారు. బీఆర్‌ఎస్ తరపున కార్యకర్తల మిగతా2లో...

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేందప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల పక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని ఇరువురు మంత్రులు కలవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరనున్నారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై.. యూరియా సరఫరా పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయనున్నారు.

# కుంభకోణాల గనిగా సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైపోవడంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. అంత పెద్ద మొత్తంలో మాయమైన బొగ్గు ఎక్కడ ఉందో యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.1600 కోట్ల విలువైన బొగ్గును మాయం చేసి, దానికి పన్నులు ఎలా చెల్లించారో లెక్కలు తేలాల్సి ఉందన్నారు.

అసలు తవ్వని బొగ్గుకు పన్నులు కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఏ ప్రాతిపదికన డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒకప్పుడు లాభాల బాటలో పయనిస్తూ, కార్మికులకు అండగా నిలిచిన సింగరేణిని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల గనిగా మార్చేసిందని హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ అక్రమాల వెనుక అధికార పక్షానికి చెందిన పెద్దల హస్తం ఉందన్న ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులకు చెందిన శోధ కంపెనీ సైతం ఈ ఓబీ అక్రమాల్లో భాగస్వామిగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థను లాభాల బాటలో నడిపించాల్సింది పోయి, సింగరేణి థర్మల్ ప్రాజెక్టును కూడా క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

**- ఉచిత బీమా పథకం ప్రారంభించనున్న సిఎం**



**హైదరాబాద్,జూన్ 23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు.

రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఓఇక్ష-క్షఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లోద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి భవన్‌లో కలుసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలను రాష్ట్రపతి కార్యాలయం ఎక్స్ వేదికగా పంచుకుంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగవచ్చన్న ఊహాగానాలు దేశ రాజధానిలో ఊపందుకున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.కాగా, మంగళవారం ఉదయం కేరళకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జార్జి కురియన్ కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 65 ఏండ్ల కురియన్ కేంద్ర మైనారిటీ వ్యవహారాలు, మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించారు. జూన్ 21న రాజ్యసభ సభ్యత్వ పదవీకాలం పూర్తయిన కురియన్‌ను తిరిగి రాజ్యసభకు నామినేట్ చేయకూడదని బీజేపీ నిర్ణయించింది.

# ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

**న్యూఢిల్లీ,జూన్ 23 :** రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి. నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్ పద్మవిభూషణ్ అందుకోగా.. సినీ రంగ ప్రముఖులు మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌తో పాటు ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి నేడు పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సినీ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. అలాగే, వీరితో పాటు సినీనటుడు మాధవన్, క్రికెటర్ రోహిత్ శర్మ, పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో 66 మందికి అందజేయగా.. మిగతా వారికి మంగళవారం ప్రదానం చేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగు తున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు.

మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్ల ను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు.

# కాంగ్రెస్ అవినీతిపై పోరాటం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కష్టంతో గెలిచిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తన స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లోకి మారారని ఆరోపించారు. ఆయననే గతంలో పదేండ్ల బీఆర్ఎస్ కాలంలో ఒక్క శేరిలింగంపల్లికి రూ.9,500 కోట్లతో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులతో ఒక ప్రగతి నివేదికను విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు.మరి ఈ రెండేండ్లలో ఎన్ని డబ్బులు నియోజకవర్గానికి తెచ్చారో గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. ?అబద్ధపు హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడని ఆరోపించారు. తులం బంగారం, మహిళలకు రూ.2500 ఇవన్నీ ఎక్కడా అని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్ళీ ఎప్పుడు అధికారంలోకి వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ హైడ్రా పేరుతో ఆరచకాలు సృష్టిస్తోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పైన కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి.

■ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

■ జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు







**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 23(పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం వెంకటాపురం మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యా బోధన విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ ల్యాబ్‌లను పరిశీలించిన విద్యార్థులు ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంపొందించుకునేలా ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. లైబ్రరీని సందర్శించి, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జ్ అరుణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం.

- జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనంగా జరిగిన భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ఎన్నికల ప్రక్రియ



**ఖమ్మం /నేలకొండపల్లి/ జూన్ 23/(పీపుల్స్ న్యూస్ )** నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్‌లో మరోసారి ఐక్యతా గళం వినిపించింది. రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తికావడంతో పాత కమిటీని రద్దు చేసి, మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవిర్భావం నుంచి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తున్న ఇల్లుట్ల సైదులు (రాజముద్ర) నే కమిటీ సభ్యులు మరోసారి పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ అధ్యక్ష పదవిని అప్పగించారు. జర్నలిస్టుల సమిష్టి నిర్ణయంతో దుద్దెల సంజయ్ (ప్రజా వాయిస్) కార్యదర్శిగా, పంభ సూర్యనారాయణ (సత్యవార్త) ఉపాధ్యక్షుడిగా, చిర్ర ముక్కంటి (బతుకమ్మ టీవీ) జాయింట్ సెక్రటరీగా, పంభ రవి (నమస్తే పత్రిక ) కోశాధికారిగా, అవుట మధు (న్యూస్ లైన్ తెలంగాణం) ప్రచార కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైన ఇల్లుట్ల సైదులు మాట్లాడుతూ, తనపై సభ్యులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధి, వృత్తి గౌరవ పరిరక్షణ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు శివాజీ (నినాదం) కుక్కల ఆదాం (నీలగిరి) వాసం ప్రసాద్ (క్రైమ్ మిర్రర్), పంభ శ్రీను (విజన్ ఆంధ్ర ) తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. భక్త రామదాసు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు జర్నలిస్టుల మధ్య ఉన్న సఖ్యత, సంఘటిత భావనకు అద్దం పట్టాయని పలువురు అభిప్రాయపడ్డారు. నూతన కార్యవర్గం నేతృత్వంలో క్లబ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# 99 రోజుల ప్రగతి కార్యాచరణలో విశిష్ట ఫలితాలు సాధించిన ములుగు జిల్లా.

◆ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో ప్రజలకు చేరువైన ప్రభుత్వ పరిపాలన. వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ములుగు జిల్లా.

◆ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి.

◆ప్రతి శాఖ కార్యక్రమాలపై ప్రత్యేక డాక్యుమెంటేషన్ రూపొందించాలి.

◆జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన...

◆ప్రజాపాలన ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్.










**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 23( పీపుల్స్ న్యూస్)** 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా విశిష్ట ఫలితాలు సాధించిందని, ఈ ప్రణాళిక ద్వారా ప్రజలకు ప్రభుత్వ పరిపాలన మరింత చేరువైందని, వినూత్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాల అమలుతో ములుగు జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గత 99 రోజుల కాలంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన పురోగతి, శాఖల వారీ విజయాలు, అమలు చేసిన వినూత్న కార్యక్రమాలపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా అందిన భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించిన వివరాలు తెలిపారు. ఫైల్ క్లియరెన్స్, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లాలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశిష్ట ఫలితాలు సాధించిందన్నారు. ప్రజలకు నేరుగా చేరువయ్యే విధంగా ప్రభుత్వ పరిపాలనను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని అభినందించారు. జిల్లాలో గత 99 రోజులలో చేపట్టిన కార్యక్రమాల అమలును శాఖల వారీగా సమీక్షిస్తూ, ఇప్పటికే సాధించిన లక్ష్యాలతో పాటు ఇంకా పూర్తికాని అంశాలను గుర్తించి, వాటి పూర్తి కోసం సంబంధిత అధికారులు సమిష్టిగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖ అమలు చేసిన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరిందని తెలిపారు. సమీక్షలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల గ్రామసభలు, బాల్య వివాహాల నిరోధానికి చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు, విద్యార్థులకు అందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన శిక్షణ, మహిళా సాధికారతకు ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలు సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యాల కల్పన, ఆయిల్ పామ్ సాగు కోసం అర్హులైన రైతుల గుర్తింపు, కొత్త విద్యా సంవత్సరానికి పాఠశాలల సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, మహాలక్ష్మి, చేయూత, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాల అమలు, జిల్లాలో చేపడుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని కూడా సవివరంగా సమీక్షించారు. సాధించిన విజయాలను సమగ్ర నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో "ప్రగతి" అంటే అభివృద్ధి, "ప్రణాళిక" అంటే కార్యాచరణ అని పేర్కొంటూ, అభివృద్ధిని సాధించేందుకు ప్రణాళికాబద్ధమైన పని విధానం అవసరమని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ములుగు జిల్లా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విశేష ఫలితాలు సాధించిందని ప్రత్యేక అధికారి హనుమంత్ కె. జండాగే, ఐఏఎస్ తెలిపారు. జిల్లాలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకు చేరే విధంగా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువయ్యేలా సేవల అందింపు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలలో జిల్లాలో అమలు చేసిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని పేర్కొన్నారు. ఇప్పటికే సాధించిన విజయాలను సమగ్రంగా నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తున్నామని, ఇంకా నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ఇదే సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ములుగు జిల్లా అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలిచే స్థాయిలో ఉన్నాయని ప్రత్యేక అధికారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్‌వో వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జీ, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిరోజ్‌గూడ శ్మశానవాటికకు సరికొత్త రూపు.. సౌకర్యాల కల్పనకు వేగంగా సుందరీకరణ పనులు

-- డివిజన్ ప్రజలకు మరింత మెరుగైన వసతులే లక్ష్యం

-- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్ జూన్ 24 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ శ్మశానవాటికలో చేపడుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంగళవారం శ్మశానవాటికలో జరుగుతున్న పనులను బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. శ్మశానవాటికను ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతూ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్మశానవాటికకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అంత్యక్రియల సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు సౌకర్యవంతంగా ఉండేందుకు విశాలమైన హాల్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. అలాగే కూర్చునేందుకు ప్రత్యేకంగా మార్బుల్ బెంచీలు, విశ్రాంతి ప్రాంతాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా మహిళలు, పురుషుల కోసం విడివిడిగా స్నానాల గదులు, వాష్‌రూమ్‌ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శ్మశానవాటిక పరిసరాలను అందంగా తీర్చిదిద్దే పనులు జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ప్రజలకు అవసరమయ్యే మరిన్ని సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. శ్మశానవాటిక అనేది ప్రతి కుటుంబానికి అవసరమయ్యే ప్రజా సదుపాయమని, అలాంటి ప్రదేశాల్లో మౌలిక వసతులు మెరుగుపడటం ద్వారా ప్రజలు ఇబ్బందులు లేకుండా అంత్యక్రియల కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని రవీందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అన్ని పనులు ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్‌గూడ బస్తి వ్యవస్థాపకులు ఎడ్ల సదానంద్, పి. యాదయ్య, నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల కవిత, స్థానిక బస్తి వాసులు మల్లారెడ్డి, ఎడ్ల అశోక్, వై. సత్యనారాయణ, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు శ్మశానవాటిక అభివృద్ధి పనులను స్వాగతిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

**నల్లగొండ సిటీ, జూన్ 23 :** టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ మంగళవారం నల్లగొండ ఎలక్ట్రిసిటీ గెస్ట్ హౌస్‌లో జిల్లా స్థాయి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లగొండ సర్కిల్‌కు సంబంధించిన టీ-కోడ్ వారీ అంచనాలు, వివిధ అభివృద్ధి పనుల పురోగతి, అమలు పరిస్థితులు అలాగే పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. కాలిపోయిన, పనిచేయడం నిలిచిపోయిన (స్టక్-అప్) విద్యుత్ మీటర్లను త్వరితగతిన మార్చడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే చర్యలను వేగవంతం చేయాలని సీఎండీ ఆదేశించారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పూర్తికాని పనుల పురోగతి, వాటి పూర్తి కోసం అవసరమైన మెటీరియల్, నిధులు, ఇతర అవసరాలపై సమీక్షించారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కొత్త అంచనాలు, బడ్జెట్



ఇండెంట్లు, ప్రతిపాదిత పనులపై చర్చించారు. విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి అవసరమైన కండక్టర్లు, కేబుళ్లు, విద్యుత్ స్తంభాలు, ఇంటర్మీడియట్ పోల్స్ ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ ప్లింత్ రైజింగ్ తదితర పనులకు అవసరమైన సామగ్రి అవసరాలను అధికారులు వివరించారు. వర్షాకాల సన్నద్ధత, విద్యుత్ అంతరాయాల నివారణ చర్యలు, ఫీడర్ల నిర్వహణ, ట్రీ ట్రిమ్మింగ్ కార్యక్రమాలు, వ్యవసాయ విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, వినియోగదారుల సేవల మెరుగుదలపై సమగ్రంగా చర్చించారు. వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మాన్సూన్ కాలంలో విద్యుత్ వ్యవస్థ సజావుగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎండీ సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, చీఫ్ ఇంజనీర్ (రూరల్ జోన్) బాలస్వామి, ఎస్ఈ (ఆపరేషన్స్) వెంకటేశ్వర్లు, నల్లగొండ సర్కిల్ పరిధిలోని 33 మండలాలు, 5 మున్సిపాలిటీలకు చెందిన డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఏఏఈలు, జేఏఓలు, ఎస్ఏఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భార్యను వేధిస్తున్నాడనే అనుమానంతో యువకుడి హత్య

**కొత్తగూడెం, జూన్ 23 :** అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఇనగంటి నాగరాజు హత్య కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలను కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మంగళవారం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన సాధన శివాజీ భార్యను నాగరాజు వెంటపడి వేధిస్తున్నాడని ఆమె తన భర్తకు తెలిపింది. ఈ నేపథ్యంలో శివాజీ, అతని భార్య నాగేశ్వరి, చెల్లెలు పరిశుద్ధ అలియాస్ ప్రమీల కలిసి నాగరాజును హత్య చేయాలని పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 21వ తేదీ రాత్రి సుమారు 10.20 గంటలకు శివాజీ నాగరాజు ఇంటికి వెళ్లి, ఇంట్లో నిద్రిస్తున్న నాగరాజుపై కత్తితో దాడి చేసి హత్య చేసి పరారైనట్లు వెల్లడించారు. అనంతరం నిందితుడు తన ఇంటికి వచ్చినట్లు సమాచారం అందడంతో వన్‌టౌన్ సీఐ ఎం. కరుణాకర్ సిబ్బందితో కలిసి శివాజీని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ఘటన సమయంలో ధరించిన టీ-షర్టును స్వాధీనం చేసుకున్నామని, అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూ టౌన్ ఎస్ఐలు రాజశేఖర్, జీవన్‌రాజ్ పాల్గొన్నారు

## పరిశుభ్రత లోపాలు.. రెస్టారెంట్లకు ఫుడ్ సేఫ్టీ శాఖ నోటీసులు




**హైదరాబాద్, జూన్ 23 :** హైదరాబాద్‌లో ఆహార భద్రతా శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో పలువురు రెస్టారెంట్లలో పరిశుభ్రత లోపాలు, నాసిరకం ఆహార పదార్థాల వినియోగం బయటపడింది. దీంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు.తనిఖీల సందర్భంగా పాడైపోయిన కూరగాయలు, బూజు పట్టిన కాలీఫ్లవర్, పాత ఆహార పదార్థాలు, వంటశాలల్లో చెత్త పేరుకుపోవడం, ఈగలు, బొద్దింకలు ఉండటం గుర్తించారు. అలాగే ఆహార పదార్థాలపై సరైన లేబుళ్లు లేకపోవడం, వంట నూనెను పదేపదే వినియోగించడం వంటి నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి.అధికారులు పాడైన పదార్థాలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని రెస్టారెంట్లకు మెరుగుదల నోటీసులు జారీ చేసి, నిర్దిష్ట గడువులో లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న రాజేంద్రప్రసాద్, మురళీమోహన్



**న్యూఢిల్లీ, జూన్ 23**

తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు రాజేంద్రప్రసాద్, మురళి మోహన్ లకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. రాష్ట్రపతి భవనంలో జరిగిన సివిల్ ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతిచేతుల మీదుగా వారు పురస్కారాలనుస్వీకరించారు.తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన రాజేంద్రప్రసాద్ తన హాస్య నటనతో ప్రత్యేక గుర్తింపు పొందగా, నటుడు, నిర్మాత, మాజీ ఎంపీ అయిన మురళీమోహన్ సినీరంగం, సామాజిక సేవలో చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా సినీ ప్రముఖులు, అభిమానులు, రాజకీయ నాయకులు వారికి అభినందనలు తెలిపారు.

## రెండు చోట్ల ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే నోటీసులు జారీ! - అధికారుల వార్నింగ్



**.హైదరాబాద్:** ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్)లో వేర్వేరు రాష్ట్రాల్లో 2 ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే భవిష్యత్తులో ఆ ఓటర్లకు ఇబ్బందులు తప్పవని కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరిస్తోంది. భారత ప్రజాప్రాతినిధ్య చట్టం 31 ప్రకారం జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని వెల్లడిస్తోంది.రెండోసారి నమోదు చేసుకోవద్దు : తెలంగాణలో ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరాదికి చెందిన ప్రజలు ఉద్యోగం, వ్యాపార నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడ్డప్పటికీ, సొంత ప్రాంతాలతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఎంతో మందికి సొంత ప్రాంతాల్లో కూడా ఓటు హక్కు ఉంది. ఎస్ఐఆర్ ప్రక్రియ దశలవారీగా కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ ముగిసిన రాష్ట్రాల్లోని వారు ఎన్యూమరేషన్ పత్రాలు అందించి అక్కడ ఓటు నమోదు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలో జూన్? 25 నుంచి ప్రారంభమవుతుంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీలో సర్వే 30వ తేదీ నుంచి మొదలవుతుంది. అయితే వేరే రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పూర్తి చేసినవారు తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణలో పూర్తి చేసినవారు వేరే రాష్ట్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో రెండోసారి నమోదు చేసుకోవద్దని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.విచారణ చేశాక చర్యలు తీసుకుంటాం : తెలంగాణలో ఒకే వ్యక్తికి 2 చోట్ల ఓట్లు ఉంటే 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' ద్వారా అధికారులు గుర్తిస్తున్నారు. కానీ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే గుర్తించడానికి ప్రస్తుతానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ లేదు. దీంతో ఈసీఐ వేరు వేరు రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే గుర్తించడానికి ఏఐ సాంకేతికతతో కేంద్రీకృత వ్యవస్థను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోంది. సర్వే ప్రక్రియ పూర్తైన తర్వాత కేంద్రం తీసుకొచ్చే ఈ సాంకేతికతో 2 ఓట్లు ఉన్నవారిని గుర్తించి, ఈఆర్వోలు విచారణ చేశాక చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు.ఒకే రాష్ట్రంలోనే ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపాలి : తెలుగు రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదైన ఎంతోమంది 2 రాష్ట్రాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. వీటిని కొనసాగించడానికి, తమ ఆస్తుల రక్షణకు తెలుగు రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను నింపాలని ఆలోచిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని శివారు జిల్లాలకు చెందిన వారు ఉమ్మడి వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఓటర్లుగా ఉన్నారు. మహారాష్ట్రకు చెందిన పలువురి పేర్లు ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో ఉన్నాయి. తెలంగాణ ఓటర్లు కూడా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు సరిహద్దు జిల్లాల్లో జీవనం సాగిస్తున్నారు. వలస కార్మికులది కూడా ఇదే పరిస్థితి. ఇలాంటి వారు చిక్కుల్లో పడకుండా ఒకే రాష్ట్రంలోనే ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.ఎవరి ఓటు తొలగించం : ఎస్ఐఆర్ సర్వేపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ ప్రధాన ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి చెన్నయ్య తెలిపారు. బీఎల్‌వోలు అందించే ఎన్యూమరేషన్ పత్రం మీద మీకు తెలిసినంత వరకు సమాచారం ఇచ్చి సంతకం పెడితే చాలని, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో మీ పేరు ఉంటుందని అన్నారు. ఆ పత్రంలో ఏమైనా సందేహాలు ఉంటేనే ఈఆర్వో నుంచి నోటీసులు వస్తాయని, అప్పుడు ధ్రువపత్రాలు సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు తుది జాబితాలో ఉంటుందని స్పష్టం చేశారు. వివరణ తీసుకోకుండా ఎవరి ఓటు తొలగించమని హామీ ఇచ్చారు.హైదరాబాద్ నగరంలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఎస్ఐఆర్‌పై జర్నలిస్టులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ జరిగినా, జరగకపోయిన ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు ఉంటాయని చెన్నయ్య స్పష్టం చేశారు. సర్వే అనంతరం బీఎల్‌వోల వారీగా ఎన్యూమరేషన్ పత్రాలు ఇచ్చిన వారి పేర్లు, ఇవ్వని వారి పేర్లు కూడా ప్రచురిస్తామని తెలిపారు. ఈసీఐనెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఓటరు సందేహాలు దాదాపుగా పరిష్కారం అవుతాయని వెల్లడించారు.

## జిల్లావ్యాప్తంగా విత్తన మేళా కార్యక్రమం ప్రారంభం









**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 23 (పీపుల్స్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో (23-06-2026) జిల్లావ్యాప్తంగా రైతు వేదికలలో విత్తన మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు వివిధ రకాల సన్న రకాల వరి విత్తనాలు, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు పప్పుధాన్యాల విత్తనాలను అధీకృత డీలర్ల ద్వారా విక్రయించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా రైతు వేదికల వద్ద ప్రత్యేక విక్రయ కేంద్రాలు (సేల్ పాయింట్లు) ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ములుగు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ కొండెం రవీందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్ , జిల్లా వ్యవసాయాధికారి సురేష్ కుమార్ జిల్లా ఉద్యానశాఖ అధికారి సంజీవరావు వ్యవసాయ అధికారి శ్రీ పరమేశ్వర్ ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి రైతు సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మంగళవారం నుంచి వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని రైతు వేదికలలో రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచబడతాయని తెలిపారు.అలాగే ములుగు మండలంలోని ఐదు రైతు వేదికలలో సంబంధిత వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో, గౌరవ సర్పంచుల చేతుల మీదుగా విత్తన మేళా కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది

## రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- ◆జిల్లాలో రోడ్డు భద్రత చర్యలను మరింత పటిష్టం చేయాలి
- ◆యువతను డ్రగ్స్ బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి
- ◆మాదకద్రవ్యాల నియంత్రణలో సంబంధిత శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలి
- ◆అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి








**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 23 (పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత చర్యల బలోపేతం, మాదకద్రవ్యాల నియంత్రణ, యువతను డ్రగ్స్ బారిన పడకుండా రక్షించడం వంటి అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాల్లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, రహదారులపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు వేగంగా అందుబాటులో ఉండే లా వైద్యశాఖ, ట్రాఫిక్ నియం త్రణలో పోలీస్ శాఖ, రహదారి నిర్వహణలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్, ఎక్సైజ్, అటవీ, విద్య, వైద్య ఆరోగ్య శాఖలు ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, ప్రజా ప్రదేశాల పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖలు పరస్పర సమాచారాన్ని పంచుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కృష్ణ వేణి,డి ఆర్ ఓ రవికుమార్,డీఎస్పీ కిషోర్, డిఎంహెచ్వో, డి ఈ ఓ,డబ్ల్యుఓ,డి ఎల్ పి ఓ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రఘునాధపాలెం గిరిజన గ్రామాలకు రూ.110 కోట్లు ఇవ్వండి.








- ◆ కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ
- ◆వరద నీటి కాలువల నిర్మాణానికి నిధుల కోసం విజ్ఞప్తి
- ◆37 పంచాయతీల్లో 28 ఏజెన్సీ, గిరిజన గ్రామాలు
- ◆శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ

**ఖమ్మం/ జూన్ 23/(పీపుల్స్ న్యూస్)**

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలంలో ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీలకు వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం కోసం రూ.110 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. సోమవారం రాసిన ఈ లేఖలో మండలంలోని డ్రైనేజీ సమస్యలను మంత్రి వివరించారు.

మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 28 ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో సరైన వరద నీటి కాలువలు లేక ఈ గ్రామాలు తీవ్ర నీటి నిల్వ, పారిశుధ్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని, గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు రూ.110 కోట్లు అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తన నియోజకవర్గ పరిధిలోని ఈ గిరిజన ప్రాంతాలకు సరిపడా స్థానిక వనరులు లేనందున, గ్రామీణాభివృద్ధి లేదా గిరిజన ప్రాంత అభివృద్ధి పథకాల ద్వారా నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని తుమ్మల కోరారు.ప్రతిపాదిత పనులు ఈ గిరిజన ప్రాంతాల్లో పారిశుధ్యం, ప్రజారోగ్యం, జీవన పరిస్థితులు, మొత్తం మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. డీపీఆర్‌తో పాటు గ్రామ పంచా యతీల జాబితాను లేఖకు జతచేస్తూ, నిధుల మంజూరుకు సాను కూలంగా స్పందించాలని కేంద్ర మంత్రిని ఆయన అభ్యర్థించారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సదాశివ హైస్కూల్ (సీబీఎస్ఈ)ను వెంటనే మూసివేయాలి: ఆర్ఎస్‌యూ

## -- టీపీవైఎఫ్ డిమాండ్



**బాలానగర్ జూన్ 24 ( పీపుల్స్ న్యూస్)** జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతిపత్రం. బాలానగర్ ఎంఈఓ సస్పెన్షన్‌కు కూడా డిమాండ్మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని బాలానగర్ మండలం ఫిరోజ్‌గూడలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సదాశివ హైస్కూల్ (సీబీఎస్ఈ) బ్రాంచ్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) మరియు తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఎఫ్) నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నగేష్ సతీష్ కుమార్, టీపీవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సదాశివ హైస్కూల్ యాజమాన్యం ప్రభుత్వ అనుమతి పొందిన రెండు బ్లాకులకే పరిమితమై ఉండాల్సి ఉండగా, అదనంగా మరో మూడు బ్లాకుల్లో విద్యాసంస్థను నిర్వహిస్తోందని ఆరోపించారు.

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న ఈ అదనపు బ్లాకులను వెంటనే రద్దు చేయాలని, యాజమాన్యంపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

**-- ఎంఈఓపై తీవ్ర ఆరోపణలు....**

సదాశివ హైస్కూల్ యాజమాన్యం అక్రమాలకు సంబంధించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా, వారిని కాపాడే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ బాలానగర్ మండల విద్యాధికారి (ఎంఈఓ)పై కూడా ఆర్ఎస్‌యూ, టీపీవైఎఫ్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తున్న ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి విద్యా సంస్థల నిర్వహణలో పారదర్శకత, ప్రభుత్వ నిబంధనల అమలు తప్పనిసరి అని పేర్కొన్న నాయకులు, అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని అన్నారు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి సదాశివ హైస్కూల్ వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గరుగుల రాజుతో పాటు పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




**హసన్ పర్తి జూన్ 23()**అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26 సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా చింతగట్టు ఆల్ఫోర్స్ కళాశాలలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేయూసీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ, హనుమకొండ ఏసీపీ, ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తి, కుటుంబం,సమాజంపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం "డ్రగ్స్ సమాజంపై చూపే ప్రభావం" అనే అంశంపై విద్యార్థులతో చిత్రలేఖన పోటీ నిర్వహించారు. యాంటీ డ్రగ్ సంతకాల సేకరణ,యాంటీ డ్రగ్ సోల్జర్" సెల్ఫీ క్యాంపెయిన్ నిర్వహించి విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్యాన్ని పెంపొందించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపోలీసు అధికారులు,కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ల్యాండ్ గ్రాబింగ్, ఫోర్జరీ, వసూళ్లకు పాల్పడుతున్న పాత నేరస్థుడి అరెస్ట్



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 23 (పీపుల్స్ న్యూస్) :** ల్యాండ్ గ్రాబింగ్, ఫోర్జరీ, వసూళ్లకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల ప్రకారం...... న్యూ మలక్‌పేట్, అక్బర్ బాగ్ కు చెందిన మహమ్మద్ నజముద్దీన్ షాకీర్ తన అమ్మమ్మగారైన దివంగత అమీనా బీ ద్వారా 1966, 1967 లలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేయబడిన పూర్వీకుల ఆస్తిని, తాము చట్టబద్ధంగా రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్‌లు మరియు రిజిస్టర్డ్ విల్ (మరణశాసనం) ద్వారా వారసత్వంగా పొంది, నిరంతరాయంగా అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. 2025వ సంవత్సరంలో, జీహెచ్ఎంసీ అనుమతి పొంది సదరు ఆస్తిపై నిర్మాణ పనులు ప్రారంభించగా, నిందితుడైన హైదరాబాద్ బండ్లగూడ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ (61)ఆ ఆస్తిలోని కొంత భాగంపై నకిలీ యాజమాన్య హక్కులను క్లెయిమ్ చేశాడు. నకిలీ 'హిబానామా' పత్రాలు , ఫోర్జరీ చేసిన స్టాంప్ పేపర్లను ఉపయోగించి, చట్టబద్ధమైన ఆస్తి యజమానులలో గందరగోళం, భయాందోళనలు సృష్టించే దురుద్దేశంతో నిందితుడు న్యాయస్థానాలలో సివిల్ సూట్లు, రిట్ పిటిషన్లను దాఖలు చేశాడు. ఈ నేరపూరిత కుట్రలో భాగంగా, సహ నిందితుడైన రాజా ఫిర్యాదుదారుడి నివాసానికి పదేపదే వచ్చి, మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ తరపున రూ. 10 లక్షలు డిమాండ్ చేశాడు. డిమాండ్ చేసిన సొమ్ము చెల్లించకపోతే అక్రమ క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించాడు. ఆ తర్వాత, ఇద్దరూ కలిసి మహమ్మద్ నజముద్దీన్ షాకీర్ నివాసానికి వచ్చి బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తూ, అక్రమంగా హత్య కేసులు బనాయిస్తామని తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసి, బెదిరింపులకు పాల్పడ్డారు. నిందితుడి నేరాల శైలినిందితుడైన మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ ఒక పాత నేరస్థుడు, ఇతడు ఒక క్రమబద్ధమైన నేర శైలిని కలిగి ఉన్నాడు. స్థానిక వార్తాపత్రికలలో (ముఖ్యంగా 'సియాసత్' వంటి పత్రికల్లో) విక్రయానికి ప్రకటనలు వచ్చిన ఆస్తులను లేదా కొత్తగా నిర్మిస్తున్న భవనాలను ఇతడు గుర్తిస్తాడు. అనంతరం, అదే ఫోర్జరీ చేయబడిన పత్రం నంబర్ (చీశీ. 183174)తో నకిలీ 'హిబానామా' పత్రాలను సృష్టించి, ఆ ఆస్తులపై అక్రమంగా హక్కులను క్లెయిమ్ చేస్తాడు. ఆ తర్వాత, అసలైన ఆస్తి యజమానులలో గందరగోళం, భయాందోళనలు సృష్టించడానికి తప్పుడు సివిల్ సూట్లు దాఖలు చేసి చట్టపరమైన చర్యలను ప్రారంభిస్తాడు. తన సహచరులు, మధ్యవర్తుల ద్వారా బాధితులను సుదీర్ఘ కోర్టు వ్యాజ్యాలు , తప్పుడు క్రిమినల్ కేసులతో భయపెట్టి, వారి నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తాడు. ఈ తరహా క్రమబద్ధమైన మోసపూరిత శైలి ద్వారా నిందితుడు పలువురు అమాయక ఆస్తి యజమానుల నుండి సుమారు రూ. 40 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. ఈ నెల 19న నిందితుడు కర్ణాటకలోని బెంగళూరుకు పారిపోయినట్లు నమ్మదగిన సమాచారం అందింది. సక్షమ అధికారుల నుండి అవసరమైన అనుమతులు పొందిన తరువాత, సబ్-ఇన్‌స్పెక్టర్ మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక పోలీస్ బృందాన్ని బెంగళూరుకు పంపించారు. ఈ నెల 22న మధ్యాహ్నం 12:30 గంటలకు, బెంగళూరులోని గంగనగర్‌లో ఉన్న నిందితుడి కుమారుడి నివాసంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ లో పెండింగ్‌లో ఉన్న దర్యాప్తును పూర్తి చేయడానికి, నిందితుడు మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్‌ను 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేయవలసిందిగా కోరుతూ మంగళవారం నాంపల్లిలోని ఎ××× అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరిగింది. నకిలీ ఆస్తి పత్రాలను సృష్టించి, అమాయక పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేసే ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు, ఆస్తి యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించడమైనది. ఇటువంటి వ్యక్తులు ఎవరైనా మిమ్మల్ని సంప్రదించినా లేదా ఇలాంటి నేరాలకు సంబంధించిన సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయగలరు. చాదర్ ఘాట్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ కె.బి. మురారి మార్గదర్శకత్వంలో, మలక్‌పేట్ డివిజన్ ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, చార్మినార్ జోన్ అడిషనల్ డీసీపీ కె. ఎండి. మజీద్ పర్యవేక్షణలో నిందితుడిని విజయవంతంగా పట్టుకున్న చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎమ్. సురేష్ రెడ్డి వారి బృందాన్ని చార్మినార్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

# మనేర్ సీబీఎస్ఈ స్కూల్‌లో ఒలింపిక్ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, జూన్ 23: కరీంనగర్ పట్టణంలోని ప్రముఖ మనేర్ సీబీఎస్ఈ పాఠశాలలో అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు వివిధ క్రీడా విన్యాసాలు ప్రదర్శించారు. ఒలింపిక్ ఉద్యమం యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. "ఒలింపిక్ రింగ్స్" ప్రతీకను విద్యార్థులు ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల హెడ్‌మాస్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.?

# అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తున్న వాహనాలపై ప్రత్యేక నిఘా







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 23 (పీపుల్స్ న్యూస్) :** మోటారు వాహనాల చట్టం ఇతర సంబంధిత చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘిస్తూ.. నకిలీ, మార్పులు చేసిన , అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తున్న వాహనాలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రత్యేక నిఘా ఉంచి, ముమ్మర తనిఖీలను ప్రారంభించారు. నగరవ్యాప్తంగా జరుగుతున్న ఇటువంటి ఉల్లంఘనలపై బాధ్యతాయుతమైన పౌరుల నుండి అందిన ఫిర్యాదులు, అర్జీలు , ఈ-మెయిల్‌ల ఆధారంగా ఈ లక్షిత చర్యలు చేపట్టబడ్డాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరం ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న తనిఖీలలో భాగంగా.. వాహన గుర్తింపును దాచడానికి, చట్టపరమైన చర్యల నుండి తప్పించుకోవడానికి , ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడానికి నకిలీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన నిందితులపై గత వారంలో వివిధ శాంతిభద్రతల పోలీస్ స్టేషన్లలో (10) క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ ఆపరేషన్ల నిర్వహణలో, నకిలీ/మార్పులు చేసిన మరియు తారుమారు చేసిన రిజిస్ట్రేషన్ నంబర్లను ప్రదర్శిస్తున్న పలు వాహనాలను గుర్తించి, వారిపై కేసులు బుక్ చేయడం జరిగింది. ఈ నకిలీ నంబర్ ప్లేట్ కేసులు మెహదీపట్నం, మహంకాళి, టోలిచౌకి (2 కేసులు), గుడిమల్కాపూర్, అంబర్‌పేట్, ఛత్రీనాక, సంతోష్ నగర్, సనత్‌నగర్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధికి సంబంధించినవి. నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ఉపయోగించే వ్యక్తులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ మరియు వాహనాల సీజ్ (స్వాధీనం)తో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ హెచ్చరించింది. మోసపూరిత వాహన రిజిస్ట్రేషన్ పద్ధతుల పట్ల తాము 'జీరో టాలరెన్స్' (సహించేది లేదు) విధానాన్ని అవలంబిస్తున్నామని పునరుద్ఘాటించింది. పౌరులందరూ నిర్దేశిత నంబర్ ప్లేట్ నిబంధనలను , ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేసింది. ప్రజల భద్రత, చట్టబద్ధమైన రోడ్డు వినియోగం మరియు సమర్థవంతమైన నేర నియంత్రణ ప్రయోజనాల దృష్ట్యా ఈ తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరాయంగా, క్రమబద్ధంగా , ముమ్మరంగా కొనసాగుతాయి.

# సిర్సపల్లిలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం



**హుజురాబాద్, జూన్ 23** బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిర్సపల్లి గ్రామంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, సర్పంచ్ పోల్సాని రామారావు మాట్లాడుతూ వితంతువులపై ఉన్న మూఢనమ్మకాలు, అపోహలను తొలగించి వారికి సమాజంలో సమాన గౌరవం కల్పించాలని పిలుపునిచ్చారు. శుభకార్యాలు, బతుకమ్మ వంటి కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఇంట ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజే శ్వర్‌రావు, కార్యదర్శి సంపత్, గ్రామ నాయకులు, బాలవికాస సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ రాజీనామా ఆమోదించిన రాష్ట్రపతి

**దిల్లీ:** రాజ్యసభ సభ్యుడిగా పదవీకాలం ముగియడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. వెంటనే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన రాజీనామాను ఆమోదించారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖతో పాటు మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖల సహాయ మంత్రిగా జార్జ్ కురియన్ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.ప్రధాని మోదీతో భేటీ అనంతరం రాజీనామాజార్జ్ కురియన్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. రాజ్యసభ సభ్యుడిగా జార్జ్ కురియన్ పదవీకాలం ఈనెల 21తో ముగిసింది. దీంతో మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈసారి ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలకు ఆయనకు మళ్లీ అవకాశం ఇవ్వకుండా అధిష్ఠానం ఇతర నాయకులను ఎంపిక చేసింది. పార్టీ తరఫున తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్?ను అభ్యర్థులుగా ప్రకటించింది. దీంతో జార్జ్ కురియన్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగడం ఖాయమైంది. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయడానికి ముందు జార్జ్ కురియన్, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అనంతరం తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు.



ప్రధానమంత్రి సిఫార్సు మేరకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(2) ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఇక మరో మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూను కూడా ఈ సారి పార్టీ రాజ్యసభకు నామినేట్ చేయలేదు.కేరళ రాజకీయాల్లోకి తిరిగిమంత్రివర్గం నుంచి వైదొలిగిన అనంతరం జార్జ్ కురియన్ మళ్లీ పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో చురుకుగా పనిచేయాలన్న తన ఆసక్తిని ఇప్పటికే పార్టీ అధిష్ఠానానికి తెలియజేసినట్లు సమాచారం. అయితే ఆయనకు జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగి స్తారా లేక రాష్ట్ర బీజేపీలో కీలక పదవి ఇస్తారా అన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై పార్టీ నాయకత్వం త్వరలో అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.మోదీ ప్రభుత్వంలో మంత్రి బాధ్యతలుజార్జ్ కురియన్ రాజీనామాతో కేంద్ర మంత్రిమండలిలో క్రైస్తవ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 1980లో బీజేపీలో చేరిన ఆయన పార్టీలో వివిధ పదవులను నిర్వహించారు. జార్జ్ కురియన్ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు, కోర్ కమిటీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి వంటి కీలక పదవులను నిర్వహించారు. అలాగే వాజ్?పేయీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఉన్న ఓ రాజగోపాల్ వద్ద ప్రత్యేక విధుల అధికారి (ఓఎస్డీ)గా కూడా పనిచేశారు. ఈ అనుభవం కారణంగానే ఆయనను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జార్జ్ కురియన్ 2024 జూన్ 9న మోదీ ప్రభుత్వంలో మైనారిటీ వ్యవహారాలు, మత్స్య, పశుసంవర్ధక శాఖల సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంత్రి అయిన కొద్దికాలానికే ఆయన మధ్యప్రదేశ్ నుంచి రాష్ట్రసభకు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంజిరపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికల్లో ఆయన ఓటమిని చవిచూశారు.జార్జ్ కురియన్ రాజీనామాతో కేంద్ర మంత్రివర్గంలో కేరళకు చెందిన ప్రాతినిధ్యం ఇప్పుడు కేవలం సురేశ్ గోపికి మాత్రమే పరిమితమైంది. కేరళలో క్రైస్తవ వర్గాలకు చేరువ కావాలన్న వ్యూహం లో భాగంగా బీజేపీ ఆయనను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంది. అయితే కంజిరప్పల్లి ఎన్నికల్లో ఓటమి, రాష్ట్రసభలో రెండో అవకాశం దక్కకపోవడం ఆయన పార్లమెంటరీ రాజకీయ ఆశయాలకు ఎదురుదెబ్బగా మారింది. అయినప్పటికీ కేరళ బీజేపీలో ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# లక్నో కోచింగ్ సెంటర్ కూల్చివేతకు నోటీసులు

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఓ కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 15 మంది సజీవదహనమైన విషయం తెలిసిందే. నగరంలోని అలీగంజ్ ఏరియాలో ఉన్న ఆ మూడు అంతస్తుల భవనాన్ని కూల్చివేసేందుకు లక్నో డెవలప్మెంట్ అథారిటీ కూల్చివేత ఆదేశాలు( జారీ చేసింది. రెసిడెన్షియల్ బిల్డింగ్ పేరుతో ఉన్న ఆ భవనంలో కమర్షియల్ స్పేస్‌ను ఎలా నిర్మించాలని అధికారులు ఆరా తీస్తున్నారు. లక్నో మున్సిపల్ అధికారులపైన కూడా చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. వాస్తవానికి ఆ బిల్డింగ్‌ను కూల్చివేయాలని 2016లో ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేని నిర్మాణంగా భావిస్తూ ఆ ఆదేశాలు ఇచ్చారు. కానీ రెండు నెలల్లోనే మళ్లీ ఆ ఆదేశాలను వెనక్కి తీసుకున్నారు.అలీగంజ్ బిల్డింగ్ కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎల్‌డీఏ వైస్ చైర్మెన్ ప్రథమేశ్ కుమార్ తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం పట్ల దర్యాప్తు



చేపట్టామని, త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆ బిల్డింగ్‌లో ఉన్న యానిమేషన్ సెంటర్‌లో కోర్సులు నేర్చుకునేందుకు భారీ సంఖ్యలో విద్యార్థులు వస్తుంటారు. అగ్నిప్రమాద ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన సిట్ బృందం ఇవాళ ఉదయం ఆ ప్రదేశానికి చేరుకున్నది.సీఎం యోగి ఆదేశాల మేరకు సిట్ బృందం దర్యాప్తు చేపడుతోంది. ఫోరెన్సిక్ ల్యాబ్‌కు చెందిన ఆరు మంది సిబ్బంది ఆ బిల్డింగ్ వద్ద ఆధారాలు సేకరించారు. అగ్నిప్రమాదం దేని వల్ల జరిగిందో, బాధ్యులు ఎవరో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# తృణమూల్‌లో అధిపత్య పోరు.. పార్టీపై పట్టు తనదేనన్న మమత

**పశ్చిమ బెంగాల్ :**రాజకీయాల్లో కీలక పరిణా మాలు చోటుచేసుకుంటున్నాయి. అధికార తృణ మూల్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు బహిర్గ తమవుతున్న తరుణంలో పార్టీ అధినేత్రి మమ తా బెనర్జీ తన ఆధిపత్యాన్ని చాటుకునేందుకు పావులు కదుపుతున్నారు. తనను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి అసమ్మతి వర్గం తొలగించిన మరుసటి రోజే కొత్త జాబితాను సిద్ధం చేశారు. నేషనల్ వర్కింగ్ కమిటీ పేరిట రూపొందించిన ఈ లిస్ట్‌ను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు.ఈ జాబితాలో మమతనే అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ ఛైర్‌పర్సన్‌గా చేర్చారు. దీంతో పార్టీపై ఇంకా తనకే పూర్తి అధికారాలున్నాయన్న సంకేతాన్ని దీదీ పంపినట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుం టున్నాయి. ఇదే సమయంలో రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలో సమావేశమై ప్రత్యామ్నాయ జాతీయ కార్యవర్గాన్ని ఏర్పాటుచేసింది. 30 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీయే అసలైన తృణమూల్ కాంగ్రెస్ అని ప్రకటించింది. ఇందులో అరూప్ రాయ్‌కు ఛైర్మన్ పదవి దక్కగా.. ఫిర్హాద్ హకీమ్, అరూప్ బిశ్వాస్ వంటి వారికి కీలక బాధ్యతలు దక్కాయి.ఇటీవలే కోల్‌కతా మేయర్ పదవికి రాజీనామా చేసిన ఫిర్హాద్ హకీమ్.. కొత్త ప్రభుత్వ పరిస్థితుల్లో సమర్థవంతంగా పనిచేయ లేకపోతున్నానని వ్యాఖ్యానించారు. దీదీకి అత్యంత సన్నిహితులైన ఫిర్హాద్ హకీమ్, అరూప్ బిశ్వాస్ అసమ్మతి వర్గ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. తిరుగుబాటు వర్గం సమావేశం అనంతరం రితబ్రత బెనర్జీ మాట్లాడుతూ.. ప్రత్యేక సమావేశంలో ప్రతినిధుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నామన్నారు. త్వరలో జిల్లా కమిటీలు, వాని అధ్యక్షుల వివరాలనూ ప్రకటిస్తామని తెలిపారు. అయితే.. దీదీని పూర్తిగా పక్కనపెట్టే లేదని, పార్టీకి మార్గదర్శకు రాలిగా ఆమెనే కొనసాగించాలనుకుంటున్నట్లు చెప్పారు.



# మోదీ తన స్నేహితుడు ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవడం ఆపాలి

**దిల్లీ:** అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ భారత్‌లో పర్యటిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విరుచుకుపడింది కాంగ్రెస్?. మోదీ తన 'మంచి స్నేహితుడు' అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవడం ఆపాలని చెప్పింది. ప్రస్తుతం భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఏ వాణిజ్య ఒప్పందంపైనా సంతకం చేయవద్దని తెలిపింది. ఈ ఒప్పందం వల్ల భారత రైతులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొంది. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని తిరస్కరించిన మలేషియా నుంచి మోదీ ప్రభుత్వం స్ఫూర్తి పొందాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అన్నారు."అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ మంగళవారం, బుధవారం దిల్లీలో ఉంటారు. చైనా ముందు మోదీ పిరికితనాన్ని పార్లమెంటులో రాహుల్ గాంధీ బహిర్గతం చేయడంతో ప్రధాని ఒత్తిడిలో పడ్డారు. ఆ సమయంలో మోదీ అభ్యర్థన మేరకు 2026 ఫిబ్రవరి 6న వాణిజ్యంపై భారత్- అమెరికా సంయుక్త ప్రకటన జారీ చేశారు. భారత ఎగుమతులపై సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తామని అమెరికా హామీ ఇచ్చింది. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలను పూర్తిగా తొలగిస్తామని లేదా గణనీయంగా తగ్గిస్తామని చెప్పింది. అలాగే ఐదేళ్లలో అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్లు అమెరికా నుంచి కొనుగోలు చేస్తామని భారత్ హామీ ఇచ్చింది. 2026 ఫిబ్రవరి 20న అధ్యక్షుడు ట్రంప్ పరస్పర సుంకాల వ్యూహం చట్టవిరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో 2026 ఫిబ్రవరి 6 నాటి ఉమ్మడి ప్రకటనలో అమెరికా భారత్‌కు అందించిన సుంకాల రాయితీ రాత్రికి రాత్రే మాయమైపోయింది. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల్లోనే, భారత్‌తో సహా తన వాణిజ్య భాగస్వాములందరిపై అమెరికా తాత్కాలికంగా 10 శాతం సుంకాన్ని విధించింది. దీనికి చట్టపరమైన ఆధారం 2026 జూలై 24తో ముగుస్తుంది. ఆ తర్వాత ఏమి జరుగుతుందనే దానిపై తీవ్ర అనిశ్చితి నెలకొంది.--జైరాం రమేశ్, కాంగ్రెస్? నేతఅమెరికా పారిశ్రామిక వస్తువులు, అనేక ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడానికి లేదా తగ్గించడానికి భారత్ అంగీకరించిన నేపథ్యంలో జైరాం రమేష్ ఈ మధ్యంతర ఒప్పందాన్ని విమర్శించారు. "అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపిస్తున్న అన్యాయమైన వాణిజ్య పద్ధతులపై భారత్‌తో పాటు మరో 60 దేశాలు అమెరికా విచారణలో ఉన్నాయి. ఈ విచారణ తుది ఫలితాలు రాబోయే వారాల్లో వెలువడతాయని భావిస్తున్నారు. ఒప్పందంపై భారత్‌తో లాంఛనంగా సంతకం చేయించడానికి అమెరికా ఈ విచారణను ఒక బెదిరింపుగా వాడుకుంటోంది. 2026 ఫిబ్రవరి 6న ప్రకటించినట్లుగా చెబుతున్నది ఒప్పందం కాదు. అది అమెరికా చేసిన దొంగతనం. జమ్మ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, బిహార్, మధ్యప్రదేశ్ వంటి వివిధ రాష్ట్రాల్లోని భారతీయ రైతులు చాలా తీవ్రంగా ప్రభావితమవుతారు. అయితే, అమెరికా చాలా తక్కువ కచ్చితమైన హామీలు ఇస్తుండగా, భారత్ మాత్రం అమెరికా నుంచి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న స్థాయిని కనీసం మూడు రెట్లు పెంచడానికి అంగీకరిస్తోంది." అని అన్నారు.జపాన్, ఐరోపా సమాఖ్య (జుఖ)తో వాణిజ్య ఒప్పందాలు ఉన్నప్పటికీ, వాటిపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరించిందని జైరాం రమేశ్? గుర్తుచేశారు. ఒకవేళ ఒప్పందం కుదిరినా, ఆ తర్వాత ఏకపక్షంగా సుంకాలు విధించరని లేదా విధిస్తామని బెదిరించరని గ్యారెంటీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. "జపాన్- ఈయూలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నప్పటికీ, అమెరికా వాటిపై సుంకాలను పెంచుతామని బెదిరించింది. ఒకవేళ ఒప్పందం కుదిరినా, ఆ తర్వాత ఏకపక్షంగా సుంకాలు విధించమని లేదా విధిస్తామని బెదిరించబడవని హామీ ఏమిటి? ఇది ఎక్కడ ఉంది? అందుకే ప్రస్తుతం భారతదేశ ప్రయోజనాలకు తీవ్రంగా వ్యతిరేకంగా ఉన్న ఏ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయాల్సిన అవసరం అస్సలు లేదు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అమెరికాతో తన సొంత వాణిజ్య ఒప్పందాన్ని తిరస్కరించిన మలేషియా నుంచి మోదీ ప్రభుత్వం స్ఫూర్తి పొందాలి. ముఖ్యంగా ప్రధాని మోదీ తన మంచి స్నేహితుడైన అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించడం మానుకోవాలి. ఆపరేషన్ సింధూర్‌ను తాను నిలిపివేశానని 100 సార్లకు పైగా ట్రంప్ చెప్పుకున్నారు, కానీ ఆ వాదనను మోదీ ఇప్పటివరకు సవాలు చేయలేదు." అని జైరాం రమేశ్ అన్నారు.



# అసెంబ్లీలో సీఎం విజయ్ గర్జన డీఎంకేకి స్ట్రాంగ్ కౌంటర్

**చెన్నై:**తమిళనాడు అసెంబ్లీ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ రణరంగం ముదిరింది. కొత్త ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ వర్సెస్ ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ మధ్య జరిగిన మాటల యుద్ధం సభలో తీవ్ర వివాదానికి దారితీసింది. అవినీతి అంశంపై సీఎం విజయ్ చేసిన వ్యాఖ్యలతో అసెంబ్లీ ఒక్కసారిగా హీటెక్కింది.అవినీతిపై వదిలేదే లేదు.అసెంబ్లీలో సీఎం విజయ్ ప్రసంగిస్తూ.. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. 'తమిళనాడులో అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే, ఎంతటి పెద్ద స్థానంలో ఉన్నా సరే.. వారిని వదిలే ప్రసక్తే లేదు' అని సీఎం కుండబద్దలు కొట్టారు.ఒకే కుటుంబం కాదు.. ప్రతి కుటుంబం మాదే..అధికారంలో ఉన్నప్పుడు కేవలం ఒకే ఒక్క కుటుంబానికి (డీఎంకేను ఉద్దేశిస్తూ..) ప్రాధాన్యం ఇవ్వడం తమ రాజకీయ విధానం కాదని సీఎం విజయ్ గట్టి చురకలు అంటించారు. తమిళనాడులోని ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అదే తమ అసలైన పాలనా విధానమని సీఎం విజయ్ స్పష్టం చేశారు.విజయ్ ప్రసంగాన్ని అడ్డుకున్న డీఎంకే..ముఖ్యమంత్రి విజయ్ నేరుగా గత పాలకులను టార్గెట్ చేస్తూ అవినీతి వ్యాఖ్యలు చేయడంతో ప్రతిపక్ష డీఎంకే సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే ఎమ్మెల్యేలు సీఎం విజయ్ ప్రసంగాన్ని అడ్డుకుంటూ నినాదాలు చేశారు. కేవలం రాజకీయ కక్షతో, బురదజల్లేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవినీతి జరిగి ఉంటే దానికి సంబంధించిన పక్కా ఆధారాలను సభ ముందు ఉంచాలని ఉదయనిధి స్టాలిన్ గట్టిగా డిమాండ్ చేశారు. రాజకీయాలు ఇంత క్రూరమా?..ఎన్నికల ప్రచారంలో జరిగిన దురదృష్టకర కరూర్ తొక్కిసలాట ఘటనపై సీఎం విజయ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్ప్రచారంలో జరిగిన దురదృష్టకర కరూర్ ~్యారు. '41 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఆ విషాదం నన్ను ఎంతగానో కలచివేసింది. ఆ బాధ నా గుండెల్లోంచి ఎప్పటికీ పోదు' అని ఆవేదన చెందారు. ఈ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేస్తూ తమపైనే నిందలు వేయడంపై ధ్వజమెత్తారు. 'రాజకీయాలు ఇంత క్రూరంగా ఉంటాయా?' అని సీఎం సభలో ప్రశ్నించారు.అప్పుడే విమర్శలా?..డీఎంకే సభ్యుల నిరసనలు, గందరగోళం మధ్యే సీఎం విజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విపక్షాల విమర్శలపై ఘాటుగా స్పందించారు. 'మేం అవుతోంది. అప్పుడే మా ప్రభుత్వంపై విమర్శలు, బురదజల్లడం ఏంటి?' అని విజయ్ ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వానికి కనీస సమయం ఇవ్వాలని, ప్రజలు ఆశించిన అవినీతి రహిత మార్పును క్షేత్రస్థాయిలో కచ్చితంగా చూపించి తీరుతామని సీఎం ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంతో సయోధ్యగానే ఉంటాం.. కేంద్ర ప్రభుత్వంతో తమ ప్రభుత్వ బంధం ఎలా ఉండబోతోందనే దానిపై సీఎం విజయ్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు అభివృద్ధి కోసం, తాము సయోధ్యగానే ఉంటామని స్పష్టం చేశారు. అయితే, సిద్ధాంతపరంగా మాత్రం తాము బీజేపీ విధానాలను, వారి ఐడియాలజీని పూర్తిగా ని సీఎం విజయ్ సభలో తేల్చిచెప్పారు.





# గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోండి.

**న్యూఢిల్లీ, జూన్ 23:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు.అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



# కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ రాజీనామా



**న్యూఢిల్లీ:** కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి జార్జ్ కురియన్( తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ సభ్యత్వం ముగిసిపోవడంతో మంత్రి పదవికి రాజీనామా సమర్పించారు. అయితే మళ్లీ రాజ్యసభ సీటు ఇచ్చేందుకు బీజేపీ పార్టీ సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో ఆయన తన పదవిని వదులుకోవాల్సి వచ్చింది. కురియన్ అందజేసిన రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించినట్లు మంగళవారం రాష్ట్రపతి భవన్ పేర్కొన్నది. మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖకు కూడా ఆయన మంత్రిగా చేశారు. ప్రధాని మోదీ ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రపతి ముర్ము ఆయన రాజీనామాను ఆమోదించారు. కేంద్ర మంత్రి మండలిలో ఉన్న క్రైస్తవ వర్గానికి చెందిన ఏకైక మంత్రి జార్జ్ కురియన్ మాత్రమే. జూన్ 21వ తేదీన ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది.

# నిరసన ప్రాంతాన్ని కుదించేందుకు పోలీసులు ప్రయత్నించారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపణ

**దిల్లీ:** నీట్- యూజీ పేపర్ లీక్ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వినూత్న కార్యక్రమం చేపట్టింది. ఇప్పటికే దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన సీజేపీ, మంగళవారం "డైపర్ విరాళాల కార్యక్రమం" ప్రకటించింది. మంగళవారం సాయంత్రం చేపట్టనున్న 'డైపర్ ఎ డే కీప్స్ లీక్స్ అవే' ప్రచార ంలో పాల్గొనాలని తమ మద్దతు దారులకు విజ్ఞప్తి చేశారు. నిరసన స్థలానికి డైపర్లు తీసుకువచ్చి వాటిపై ప్రధాన్ రాజీనామా డిమాండ్‌ను రాయాలని కోరారు. "ఒక డైపర్ తీసుకురండి. దానిపై ప్రధాన్ రాజీనామా డిమాండ్‌ను రాయండి. అది విద్యాశాఖ మంత్రికి చేరేలా మేము చూసుకుంటాము." అని సీజేపీ పేర్కొంది.ఇదిలా ఉండగా, నిరసన ప్రాంతాన్ని కుదించేందుకు పోలీసులు ప్రయత్నించారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. పేపర్ లీకుల్లో పాల్గొన్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోకుండా, విద్యార్థులను శిక్షిస్తున్నారని ఆరోపించారు. సోమవారం రాత్రి దిల్లీ పోలీసులు బారికేడ్లను తొలగించి, నిరసన స్థలాన్ని చిన్న ప్రాంతానికి కుదించేందుకు ప్రయత్నించారని అన్నారు. కాగా, ఈ ఆరోపణలపై దిల్లీ పోలీసుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.నీట్ వివాదంతో సహా పేపర్ లీకులు, పరీక్షా అవకతవకలపై జవాబుదారీత నం కోరుతూ సీజేపీ ఆందోళనలు చేపట్టింది. ఈ క్రమంలోనే విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు నిరసన కొనసాగుతుందని ఆ పార్టీ స్పష్టం చేసింది. ఇందులో భాగంగానే శనివారం నుంచి దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోంది. మంగళవారం నాటికి ఈ నిరసన నాలుగో రోజుకు చేరుకుంది. పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల స్మృతిగా నిరసన ప్రదేశంలో కొవ్వొత్తులు వెలిగించారు. ఈ నిరసనలో విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన ఆందోళనలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. ఆధార్, పాన్ కార్డుల తనిఖీ విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు దిల్లీ పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. నిరసన స్థలానికి వచ్చేవారిని ఆధార్, పాన్ కార్డులను చూపించాలని అడ్డుకుంటున్నారని దీప్కే ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య హక్కులకు సంబంధించిన అంశమని, ప్రజలను అనవసరమైన వేధింపులకు గురిచేయకూడదని అఎపాన్ కార్డులను చూపించాలని అడ్డుకుం ్నారు. గత మూడు రోజులుగా తాము ఎటువంటి ఇబ్బందులూ కలిగించకుండా శాంతియుతంగా కూర్చున్నామని గుర్తు చేశారు. నిరసనల్లో పాల్గొనేవారు నిరంతరం శాంతిభద్రతలను పాటిస్తూ పోలీసులకు సహకరిస్తున్నారని చెప్పారు. అయినా, బారికేడ్ల వద్ద ప్రజలను ఆపి గుర్తింపు పత్రాలను అడగడం ఆశ్చర్యకరమని తెలిపారు.



# దేశంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రం !

దేశంలో రాజకీయాలు అనూహ్య మలుపు తిరుగుతున్నాయి. ప్రధాన పార్టీలన్నీ డంగయిపోతున్నాయి. బెంగాల్ ఫలితాల తరవాత మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆమెను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ మెజార్టీ ఎమ్మెల్యేలు తీర్మానం చేశారు. ఇక మహారాష్ట్రలో బాలథాక్రే స్థాపించిన శివసేన దాదాపు అంతర్ధానం అయ్యే దుస్థితిలో ఉంది. యూపిలో అఖిలేశ్ పార్టీలో సైతం ముసలం పుట్టింది. ఇదంతా యాదృచ్ఛికంగా జరుగుతన్నదని భావించడానికి లేదు. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు వీగిపోయిన తరవాత అధికార బిజెపి వేస్తున్న ఎత్తులకు ప్రాంతీయ పార్టీలు చిత్తవుతున్నాయి. ఇదే ఆయా పార్టీల పునాదులను పెకిలిస్తోందని భావించాలి. ఇదంతా కూడా మళ్లీ డీ లిమిటేషన్, మహిళా బిల్లును గట్టెక్కించే పనిలో అధికార పార్టీ చేస్తున్న కసరత్తుగానే గుర్తించాలి. ఈసారి ఈ రెండు బిల్లును ఎలాగైనా గట్టెక్కించే పనిలో మోడీ ద్వయంయ ఉన్నట్లుగా అర్థం అవుతోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముసాయిదాను సిద్ధం చేసినా పార్లమెంట్‌లో తగిన మద్దతు దక్కుతుందన్న నమ్మకం కలిగితేనే ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ చట్టం ఆమోదం పొందాలంటే లోక్‌సభ.. రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల ప్రత్యేక మెజారిటీ సాధించాలి. అంతటితో ఈ ప్రక్రియ పూర్తి కాదు. దేశంలోని కనీసం సగంరాష్ట్రాల శాసనసభలు ఈ బిల్లును ఆమోదించి తీరాల్సి ఉంటుంది. సంఖ్యాబలంపై పూర్తి ధీమా వచ్చాకే ఎన్డీయే సర్కార్ ఈ మహిళా బిల్లును అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. గతంలో జరిగిన అవమానానికి బద్లా తీసుకునే పనిగా కూడా భావిస్తున్నారు. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ల అమలుపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ బిల్లును అమలులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెరవెనుక పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. డీలిమిటేషన్.. సీట్ల పెంపు లాంటి కీలక అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఓ సరికొత్త ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే దీనిని గట్టెక్కించే పనిలో భాగగంఆ బలాన్ని పెంచుకునే ఎత్తులో బిజెపి ఉన్ట్లు స్పష్టం అవుతోంది. గతంలో ప్రతగిపాదించినట్లుగానే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను ఏకంగా 50 శాతం పెంచే ఆలోచనలో మోడీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్న డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంతో అది వీగిపోయింది. బెంగాల్, తమిళనాడు ఎన్నికల తర్వాత విపక్షాల బలం తగ్గడంతో మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోంది. మరింత పకడ్బందీగా 133వ రాజ్యాంగ సవరణను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా సీట్ల పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న అభ్యంతరాలకు చెక్ పెట్టేలా ఈ కొత్త ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పెంపు వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 1971 జనాభా లెక్కల ఆధారంగానే కొనసాగించాలని కేంద్రం గట్టిగా భావిస్తోంది. అదే సమయంలో ఒక రాష్ట్రం పరిధిలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పునకు మాత్రం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ కొత్త ముసాయిదా లో అత్యంత కీలకమైన అంశం చట్టసభల స్థానాల పెంపు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను భారీగా పెంచబోతున్నారు. వీలైనంత వరకు అన్ని చోట్లా ఏకంగా 50 శాతం మేర సీట్లను పెంచాలని కేంద్రం భావిస్తోంది.. సాధ్యమైనంత వరకు 50 శాతం పెంపు విధానాన్ని అమలు చేసి.. మహిళలకు తగినన్ని సీట్లు కేటాయించాలని చూస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 55, 81, 82తో పాటు 170, 330లకు మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న డీలిమిటేషన్ బిల్లులో కూడా తగిన సవరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఈ కొత్త సూత్రాల ఆధారంగానే తన పనిని కొనసాగించాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే ముందుగా సభలో మొత్తం సభ్యుల సంఖ్య పెరగాలి. అప్పుడే సిట్టింగ్ ఎంపీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ సీట్ల పెంపు ప్రక్రియతో కేవలం మహిళలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా భారీగా రాజకీయ లబ్ది చేకూరనుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం చూస్తే.. లోక్‌సభలో ఎస్సీ స్థానాలు ప్రస్తుతమున్న 84 నుంచి ఒకేసారి 136కు పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే ఎస్టీల స్థానాలు కూడా 47 నుంచి 70కి పెరగనున్నాయి. ఈ మార్పు చేయడం ద్వారా లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలకు దక్కాల్సిన పూర్తి 16 శాతం కోటా వారికి అందుతుంది. పెరిగిన ఈ కొత్త స్థానాల్లో మహిళా రిజర్వేషన్లను వర్టికల్ విధానంలో పక్కాగా అమలు చేస్తారని ప్రచారం. అంటే పెరిగిన ఎస్సీ.. ఎస్టీ స్థానాల్లో కూడా మూడో వంతు సీట్లను ఆయా వర్గాలకు చెందిన మహిళలకే కేటాయిస్తారు. ఈ మొత్తం రాజకీయ ప్రక్రియను 2029 సాధారణ ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. డీలిమిటేషన్ విషయంలో పలు రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని.. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపేలా ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పటికే ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే ఈ భారీ నిర్ణయం అమలు చేయడం ప్రభుత్వానికి అంత సులభం కాదు. దీనికోసం చట్టసభల్లో స్పష్టమైన సంఖ్యాబలం అత్యవసరం. అందుకే ఇప్పుడు ఆయా పార్టీల్లో పగుళ్లు పడుతు న్నాయి. బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో దాదాపు ఆయా ప ఆర్టీలకు వణుకు పుట్టించేలా చీలికలు మొదలయ్యాయి. దీంతో లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ కోసం యత్నాలు మొదలయ్యాయని భావించాలి. తమిళనాడులో కూడా డిఎంకె పరోక్షంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్‌పై గుర్రుగా ఉన్న ఆ పార్టీ,ఇండి కూటమితో కలసి వెళ్లకపోవచ్చు. మొత్తంగా రానున్న రోజుల్లో ఈ ముఖచిత్రం మరింత స్పష్టంగా ఆవిష్కృతం కానుంది.

# 60 ఏళ్ల ప్రయాణంలో శివసేన అంతర్ధాన దశ

**ఉద్ధవ్ స్వయంకృతంతో పార్టీకి ముప్ప**

**తండ్రి ఆశయాలు కాపాడడంలో పూర్తిగా విఫలం**



**ముంబై,జూన్23:** మహారాష్ట్రలో బలంగా నిలిచిన శివసేన కథ ఇంక కంచికేనా అన్న చర్చ సాగుతోంది. బాణంలా దూసుకుని వచ్చిన బాల్ థాక్రే స్థాపించిన 'శివసేన' సరిగ్గా 60 వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకలకు సిద్ధం అవుతున్న వేళ..అంతర్ధానానికి దగ్గరవుతోంది. యాదృచ్ఛికమే అయినా 60 వసంతాల పార్టీ ఇలా కావడం స్వయంకృతమే. 1966 జూన్ 19న ముంబైలోని చారిత్రాత్మక శివాజీ పార్క్‌లో బాల్ థాక్రే కొబ్బరికాయ కొట్టి ఈ పార్టీని ప్రారంభించారు. నాడు కొద్దిమంది మద్దతుదారులు, వేలాది మంది 'మరాఠీ మానుస్' సాక్షిగా పురుడుపోసుకున్న ఈ ప్రాంతీయ మహావృక్షం.. రెక్కలు విరిగాయి. నేలకొరగడానికి సిద్ధంగా ఉంది. విచిత్రమేమిటంటే.. బాల్ థాక్రే స్థాపించిన అసలైన 'శివసేన' పేరు, దాని సాంప్రదాయక 'విల్లు-బాణం' గుర్తు ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే వశమయ్యాయి. మరోవైపు ఉద్ధవ్ థాక్రే వద్ద తండ్రి పెట్టిన పార్టీ పేరు కానీ, గుర్తు కానీ మిగల్లేదు. వారి పార్టీ ఇప్పుడు 'శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే)'గా రూపాంతరం చెంది, 'మశాల్' (దివిటీ) గుర్తుతో మనుగడ సాగిస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ దివిటీ సైతం దాదాపు ఆరిపోయే స్థితికి చేరుకుంది. శివసేనను స్థాపించినప్పుడు బాల్ థాక్రే రెండు ప్రధాన ఆశయాలను నిర్దేశించుకున్నారు. ఒకటి 'మరాఠీ అస్తిత్వం', రెండోది 'హిందుత్వ సిద్ధాంతం'. కానీ నేడు ఉద్ధవ్ థాక్రే తన తండ్రి నుంచి వచ్చిన ఈ రెండు రాజకీయ వారసత్వాలను కాపాడుకోవడానికి తీవ్రంగా పోరాడాల్సి వస్తోంది. బాల్ థాక్రే హయాంలో శివసేన సాధించిన శిఖరాగ్రాల నుంచి ఉద్ధవ్ హయాంలో ఎదుర్కొంటున్న జీవన్మరణ పరిస్థితి వరకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. 1992 జులై 18న శివసేనలో జరిగిన ఘటన సంచనలంగా మారింది. బాల్ థాక్రే పార్టీని ఒక సొంత ఆస్తిలా చూస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో కలత చెందిన బాల్ థాక్రే, పార్టీ ముఖపత్రం 'సామ్నా'లో ఒక వ్యాసం రాస్తూ.. తాను శివసేన నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఈ వార్తతో మహారాష్ట్రవ్యాప్తంగా ఉన్న శివసైనికుల్లో తీవ్ర కలకలం రేగింది. ముంబైలోని శివసేన ప్రధాన కార్యాలయం వెలుపల లక్షలాది మంది సైనికులు తరలివచ్చి.. 'బాలాసాహెబ్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని కన్నీటితో వేడుకున్నారు. శివసైనికులకు తనపై ఉన్న ఆ అచంచలమైన ప్రేమాభిమానాలను చూసి బాల్ థాక్రే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోక తప్పలేదు. బాల్ థాక్రే బతికున్నంత కాలం మహారాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువు వారి నివాసమైన 'మాతోశ్రీ' మాత్రమే. శివసేన అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. ముంబై నగర రిమోట్ కంట్రోల్ బాలాసాహెబ్ చేతుల్లోనే ఉండేది. 'మాతోశ్రీ' నుంచి చిన్న సంకేతం వస్తే చాలు.. ముంబై స్థంభించిపోయేది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం స్వయంగా ముంబై పోలీసులు సైతం శివసేన ప్రముఖుడిని అభ్యర్థించాల్సిన పరిస్థితి ఉండేది. కోవిడ్ లాక్‌డౌన్ కంటే ముందే.. ముంబై లోకల్ రైళ్లకు బ్రేక్ వేయగల ఏకైక శక్తి బాల్ థాక్రేకే ఉండేదని ఇప్పటికీ ముంబై ప్రజలు చెప్పుకుంటారు. కానీ, నేడు బాల్ థాక్రే శతాబ్ది జయంతి ఉత్సవాల వేళ, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని పార్టీ రెండోసారి ఘోరమైన చీలికను ఎదుర్కొంటోంది. ఆయన కుడిభుజం లాంటి సంజయ్ రౌత్ కేవలం ప్రత్యర్థులపై వీధి రౌడీల తరహాలో విమర్శలు చేయడానికే పరిమితమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాల్ థాక్రేకు, ఉద్ధవ్ థాక్రేకు రాజకీయ వ్యూహాల్లోనూ, వ్యక్తిత్వంలోనూ నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. బాల్ థాక్రే తన జీవితంలో ఎన్నడూ అధికార పీఠాన్ని ఆశించలేదు. ఆయన ఎప్పుడూ 'కింగ్' అవ్వాలని అనుకోలేదు, 'కింగ్‌మేకర్' గానే ఉండటానికి ఇష్టపడ్డారు. శివసైనికులు బాలాసాహెబ్ కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడ్డారంటే.. ఆయన దశాబ్దాల పాటు క్షేత్రస్థాయిలో చేసిన పోరాటమే దానికి కారణం. 2003 నుంచి పార్టీలో ఉద్ధవ్ జోక్యం పెరిగిన తర్వాత, శివసేన ఏకంగా నాలుగు సార్లు పెద్ద తిరుగుబాట్లను చవిచూసింది. ఉద్ధవ్‌పై తిరుగుబాటు చేసిన ప్రతి ఒక్కరి వాదన ఒక్కటే.. ఆయనలో బాల్ థాక్రే లక్షణాలు ఏమాత్రం లేవని, అయినా సరే అందరూ తనను బాలాసాహెబ్‌లాగే గౌరవించాలని ఉద్ధవ్ ఆశిస్తారని అసమ్మతి నేతలు ఆరోపిస్తుంటారు. బీజేపీతో కలిసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత, ఉద్ధవ్ థాక్రే అనూహ్యంగా ప్లేట్ ఫిరాయించి కాంగ్రెస్, ఎన్సీపీలతో చేతులు కలిపి స్వయంగా ముఖ్యమంత్రి అయ్యారు. అంతేకాకుండా తన సొంత మంత్రివర్గంలో కొడుకు ఆదిత్య థాక్రేకు మంత్రి పదవి కట్టబెట్టారు. ఉద్ధవ్ నిర్ణయాలపై ఆయన భార్య రష్మి థాక్రే, కుమారుడు ఆదిత్య థాక్రే, సంజయ్ రౌత్‌లతో కూడిన ఒక ప్రత్యేక కోటరీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఇది బాలాసాహెబ్ ఇమేజ్ ముందు ఉద్ధవ్‌ను బలహీనంగా మార్చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తారు. బాల్ థాక్రే బతికుండగానే జరిగిన మొదటి తిరుగుబాటు ఇది. భుజబల్ ఆ తర్వాత కాంగ్రెస్, ఎన్సీపీల ద్వారా రాజకీయాల్లో కొనసాగారు. విచిత్ర మేమిటంటే, ఆ తర్వాత కాలంలో అదే భుజబల్‌ను ఉద్ధవ్ తన మంత్రి వర్గంలో చేర్చుకోవాల్సి వచ్చింది.ఇప్పుడు ఏక్‌నాథ్ షిండేతో మొత్తం శివసేన రూపం మారిపోయింది. అసపలు శివసేనకు షిండే నాయకుడయ్యారు. ఇటీవల ఆరుగురు ఎంపీలు కూడా వెళ్లిపోవడంతో ఉద్ధవ్ శివసేన మరింత బలహీనపడింది.

# పాక్, ఖతార్‌లను నమ్మలేం

- ఉగ్రవాదానికి ఊతమిచ్చిన ఘనత వారిది
- బిన్‌లాడెన్‌ను దాచిపెట్టిన చరిత్ర పాక్‌ది
- జెడి వాన్స్ వ్యాఖ్యలపై ఇద్దరు సెనేటర్ల విమర్శలు



**వాషింగ్టన్,జూన్23:** పాకిస్థాన్‌పై ప్రేమను వ్యక్తం చేస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై అమెరికాకు చెందిన ఇద్దరు సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ దేశ ఉగ్రచరిత్ర గురించి ప్రస్తావిస్తూ, బిన్ లాడెన్‌ను దాచిన ఘనత పాక్‌దని అన్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, ఖతార్ దేశాలపై అమెరికాకు చెందిన ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు రిక్ స్కాట్, టిమ్ షీహీ ఘాటుగా స్పందించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన చరిత్ర ఆ దేశాలకు ఉందంటూ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాగా, అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందానికి సంబంధించిన సాంకేతిక వివరాలపై స్విట్జర్లాండ్‌లో ఇటీవల చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి పాకిస్థాన్, ఖతార్ నాయకులతో వాన్స్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మేము పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నాం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. అయితే, ఈ చర్చల్లో పాకిస్థాన్, ఖతార్‌లను నిష్పక్షపాత మధ్యవర్తులుగా చూడకూడదని సెనేటర్ రిక్ స్కాట్ తేల్చి చెప్పారు. మధ్యప్రాచ్యంలో యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలే వాషింగ్టన్‌కు నిజమైన మిత్రదేశాలని పేర్కొన్నారు. ఆ దేశాలనూ అమెరికా చర్చల్లో చేర్చుకోవాలని స్కాట్ సూచించారు. 'మన నిజమైన స్నేహితులు ఎవరో ఇప్పటికే అందరికీ స్పష్టంగా తెలిసి ఉండాలి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన సుదీర్ఘ చరిత్ర ఖతార్, పాకిస్థాన్‌లకు ఉంది. ప్రస్తుతం వారు అర్థవంతమైన శాంతిని సాధించడం కంటే ఇరాన్ దశాబ్దాల నాటి ఉగ్రవాద ప్రచారాన్ని ప్రోత్సహించడానికే మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. అందరికీ ప్రయోజనం చేకూర్చే ఆచరణీయమైన ఒప్పందానికి ఇంకా ఆస్కారం ఉంది' అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మోంటానా సెనేటర్ టిమ్ షీహీ కూడా పాకిస్థాన్‌ను విమర్శించారు. 'పాకిస్థాన్ ఒక దశాబ్దం పాటు బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చిందనే విషయాన్ని మనం మరిచిపోకూడదు. పాకిస్థానీలు ఐఎస్‌ఐ ద్వారా మాపై పోరాడే వారికి నిధులు సమకూర్చారు. ముఖ్యంగా అయతుల్లాకు నిధులు అందించారు. ఖతార్ కూడా దశాబ్దాలుగా ఉగ్రవాద సంస్థలకు మనీలాండరింగ్ ద్వారా డబ్బును అందిస్తోంది. ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ శాంతి ఒప్పందంలో పాకిస్థాన్, ఖతార్‌లు పాల్గొంటే.. ఆ చర్చల్లో యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలనూ చేర్చుకోవాలి. మధ్యప్రాచ్యంలో ఆ మూడు దేశాలే అమెరికాకు నిజమైన మిత్రదేశాలు' అని పేర్కొన్నారు. కాగా, వీరి వ్యాఖ్యలు ఇప్పటికే ఉన్న వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది.

# అమెరికా పౌరసత్వం మరింత ఖరీదు

**- ఫైలింగ్ ఫీజులను 75శాతం పెంచే యోచన**



**వాషింగ్టన్,జూన్23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇమిగ్రేషన్ రూల్స్‌ను కఠినతరం చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆయన కార్యవర్గం చేసిన ప్రతిపాదనలతో అమెరికా పౌరసత్వం మరింత ఖరీదుగా మారనుంది. పౌరసత్వ దరఖాస్తుల ఫైలింగ్ ఫీజులను 75 శాతం మేర పెంచాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ప్రతిపాదించింది. సక్రమ మార్గంలో వచ్చిన వలసదారులు పౌరసత్వానికి దరఖాస్తు చేసుకుంటే.. ప్రాసెసింగ్, వెట్టింగ్ ఖర్చులు భరించాల్సిరావడంతో పాటు ఇప్పటివరకు ఉన్న పలు మినహాయింపులను కూడా కోల్పోనున్నారు.

# హర్మ్యూజ్‌పై పట్టుకోసం ఇరాన్ బెట్టు

**- అమెరికన్లను ఎప్పుడూ నమ్మబోమన్న ఇరాన్**


**టెహ్రాన్,జూన్23:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలోనూ.. హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ తరచూ ఏదో ఒక ప్రకటన చేస్తూనే ఉన్నాయి. హర్మ్యూజ్ నిర్వహణను ఇరానే చూస్తుందని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జలసంధి.. యుద్ధానికి ముందున్న స్థితికి ఎప్పటికీ తిరిగిరాదన్నారు. మేం అమెరికన్లను ఎన్నడూ నమ్మలేదు. ఇప్పుడూ నమ్మడం లేదు. భవిష్యత్తులోనూ వారిపట్ల ఆ ధోరణితో ఉండటం సమంజసమే అని ఘాలిబఫ్ అమెరికా పట్ల ఇరాన్‌కున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్విట్జర్లాండ్‌లో ఇప్పటికే రెండు దేశాల మధ్య చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఫ్రీజ్ చేసిన 12 బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి తుది ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. కాగా.. తమ నుంచి సోయా, మొక్కజొన్న, గోధుమలు కొనేందుకు ఇరాన్ అంగీకరిస్తే.. ఫ్రీజ్ చేసిన ఆ దేశ ఆస్తులను విడుదల చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్మ్యూజ్‌పై భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. హర్మ్యూజ్ పూర్తిగా తెరిచే ఉందని ప్రకటించారు. ఈ జలసంధికి మరోవైపున ఉన్న ఒమన్ దేశం తాజా పరిణామాలపై స్పందించింది. అంతర్జాతీయ చట్టాలకు, టోల్ రహిత ప్రయాణానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించింది. ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయని పేర్కొంది.



బుధవారం, జూన్ 24, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీష్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయ మైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్టించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్నాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణీ దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం.శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం.జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసం

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!



సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో 'మేల్ మరువత్తూర్' క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఈ ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య, పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# "పని భారం, ఒత్తిడి"తో అలసిపోతున్నారా? మీ ప్రాధాన్యతలను మార్చుకోమంటున్నారు నిపుణులు!



'రోజులో 17,18 గంటలు పనిచేసినా సంతృప్తి లేదు. ఇక పని భారం ఎక్కువవుతుంది. ఒత్తిడి తట్టుకోలేకున్నా, అవకాశాలు రావడం లేదు' అంటూ ఎన్నో సమస్యలు చెబుతుంటారు మహిళలు. ఇవన్నీ నిజమే కానీ, వీటికి ప్రధాన కారణం మాత్రం సరైన ప్రాధాన్యతల్ని పాటించకపోవడమే అని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో మీరీ ప్రాధాన్యతల్ని పాటిస్తున్నారో లేదో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!టైం కేటాయించుకోకపోవడం : లేడికి లేచిందే పరుగు అన్నట్లు రోజులో తమకంటూ అరగంటైనా కేటాయించుకోవడానికి వెనకడుగు వేస్తారు. టైం లేదంటూ సరిపెట్టుకుంటారు. అందుకే చిన్నచిన్న అపజయాలకే కుంగిపోతుంటారు. 'నేనింత కష్టపడుతున్నా ఏం లాభం లేదంటూ' నిట్టూరుస్తుంటారు. దీనికి ప్రధాన కారణం ఆత్మసంతృప్తి లేకపోవడమే అంటున్నారు నిపుణులు. అందుకే, మీకంటూ అరగంటైనా కేటాయించు ?ని, తర్వాత రోజుని మొదలుపెడితే ఏ సమస్యా ఉండదని చెబుతున్నారు.వయస్సు పెరిగే కొద్ది వేధించే చర్మ సమస్యలు – ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చు!బాధ్యతలు తీసుకోకపోవడం : చాలామంది ఆడవాళ్లు ఎంత పనైనా చేస్తారు కానీ, నాయకత్వ బాధ్యతలు మాత్రం మాకొద్దు అంటుంటారు. మేం అందుకు అర్హులం కాదు, అదనపు ఒత్తిడి, సహకారం ఉండదు వంటి కారణాలు చెబుతారు. కానీ, అవకాశం వచ్చినప్పుడు బాధ్యతలు తీసుకోవడానికి వెనకాడకూడదని నిపుణులు చెబుతున్నారు. విజయం సాధించడానికి పరిమితుల్ని దాటి ప్రయత్నం చేయాలంటున్నారు.అంతటితో ఆగిపోవడం : 'నా దగ్గర చాలా డిగ్రీలు ఉన్నాయి. నా ఉద్యోగానికి ఎలాంటి ఢోకా లేదు' అంటూ జాబ్‌లో చేరిన కొన్నాళ్లకే కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపనను వదిలేస్తారు. దీనివల్ల తమ కెరీర్? గ్రోత్?లో వెనకబడిపోతుంటారు. ఈ క్రమంలో రంగమేదైనా నిత్య విద్యార్థిలా ఉండాలంటునా ?రు నిపుణులు. కొత్త నైపుణ్యాలు, పుస్తకాలు, అనుభవాలు, శిక్షణలు అందిపుచ్చుకునేందుకు ప్రయత్నించాలని సూచిస్తున్నారు.వెనకడుగు వేయడం: ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారు. అవి ఏమాత్రం బెడిసి కొట్టినా తమని తాము నిందించుకుంటారు. కొంతమంది అయితే తమ నిర్ణయాల వల్ల ఎదుటి వాళ్లు ఎక్కడ బాధపడుతారని వెనకడుగు వేస్తుంటారు. అయితే, మీరు తీసుకునే ప్రతి నిర్ణయం అందరినీ సంతోషపెట్టలేదని తెలుసుకుని ముందడుగు వేయాలంటున్నారు నిపుణులు. మనం చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు వెళ్లే ధైర్యాన్ని కూడగట్టుకోవడమే విజయానికి తొలిమెట్టని చెబుతున్నారు .అలాగే, సమతులాహారం, మానసిక ఆరోగ్యం, విశ్రాంతి, సరైన నిద్ర కూడా ఆరోగ్యకర జీవనంలో భాగమేనని మరచిపోకూడదు. రోజులో వీటి ప్రాధాన్యాన్ని తగ్గించకూడదు. డబ్బును సంపాదించడమే కాదు, దాన్ని పొదుపు – మదుపు చేయడం, పెట్టుబడులు పెట్టడం, భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించకోవడం కూడా ముఖ్యమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో లక్ష్యాలు పెట్టుకుని, ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుంటూ ఉండాలి. చిన్న చిన్న విజయాల్ని కూడా ఆస్వాదించ డిప్రెషన్, అసంతృప్తులు మీ దరి చేరవట.

# స్కోడా కోడియాక్ RS వచ్చేస్తోంది- బుకింగ్‌లు ఎప్పటి నుంచంటే?



భారత మార్కెట్లోకి "స్కోడా కోడియాక్ ఆర్ఎస్" త్వరలో అడుగుపెట్టనుంది. అంతకంటే ముందు, ఈ పర్ఫార్మెన్స్ ఎస్‌యూవీ బుకింగ్‌లు జూన్ 22, 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. దేశంలో చెక్ కార్ల తయారీ సంస్థ నుంచి వస్తున్న తొలి ఆర్ఎస్-బ్యాడ్జ్ ఎస్‌యూవీ ఇదే కావడం విశేషం.మొదటి బ్యాచ్‌లో ఈ ఎస్‌యూవీకి చెందిన కేవలం 50 యూనిట్లను మాత్రమే మార్కెట్లోకి తీసుకురానున్నారు. స్కోడా కోడియాక్‌కు చెందిన ఈ పర్ఫార్మెన్స్-ఓరియెంటెడ్ వెర్షన్‌లో "స్కోడా ఆక్టేవియా ఆర్ఎస్"లో ఉండే 2.0-లీటర్ టీఎస్ఐ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌నే వాడనున్నారు. స్కోడా ఆక్టేవియా ఆర్ఎస్ కూడా ఈ ఏడాది చివర్లో భారతకు రెండో అలాట్‌మెంట్ కింద తిరిగి వస్తుందని భావిస్తున్నారు.స్కోడా కోడియాక్ ఆర్ఎస్ డిజైన్: డిజైన్ పరంగా చూస్తే, కొత్త "కోడియాక్ ఆర్ఎస్" స్టాండర్డ్ మోడల్ కంటే విభిన్నంగా, మరింత అగ్రెసివ్ లుక్?లో ఉంటుంది. ఇందులో కొత్తగా డిజైన్ చేసిన బంపర్లు, గ్లాస్-బ్లాక్ ఎక్స్‌టీరియర్ యాక్సెంట్లు, ఆర్ఎస్-కోసం ప్రత్యేకంగా రూపొందించిన సరికొత్త అల్లాయ్ వీల్స్, వెనక భాగంలో ట్విన్-ఎగ్జాస్ట్ సెటప్ ఉపయోగించారు.స్కోడా కోడియాక్ ఆర్ఎస్ ఇంజిన్: ఈ కారులో కంపెనీకి చెందిన సుపరిచితమైన 2.0-లీటర్ టీఎస్ఐ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే ఇంజిన్ "స్కోడా ఆక్టేవియా ఆర్ఎస్"లో కూడా ఉంటుంది. ఈ 4-సిలిండర్ ఇంజిన్ 261 ఎచ్‌పీ పవర్, 400 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ప్రస్తుతం భారతదేశంలో అటర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇది ముద్దుతున్న స్టాండర్డ్ స్కోడా కోడియాక్‌తో పోలిస్తే 60 ఎచ్‌పీ అదనపు పవర్, 80 ఎన్ఎం అదనపు టార్క్‌ను అందిస్తుంది. ఈ కారులో 7-స్పీడ్ డీఎస్‌జీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉపయోగించారు. ఇది నాలుగు చక్రాలకు పవర్?ను అందిస్తుంది. ఈ కారు 0 నుంచి 100 వేగాన్ని 6.3 సెకన్లలో అందుకుంటుందని, దీని టాప్ స్పీడ్ 231 కెఎంపీహెచ్ అని స్కోడా ఆటో చెబుతోంది. స్కోడా కోడియాక్ ఆర్ఎస్ ధర: స్కోడా ఆటో ఇండియా ఇటీవల తన అప్‌డేటెడ్ కోడియాక్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 46.99 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. మెరుగైన పనితీరును అందించే హార్డ్‌వేర్, ఆర్ఎస్-స్పెసిఫిక్ అప్‌డేట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, "స్కోడా కోడియాక్ ఆర్ఎస్"ను కేవలం ఒకే ఒక 'ఫుల్లీ లోడెడ్' (అన్ని ఫీచర్లతో కూడిన) వేరియంట్?గా విడుదల చేసే అవకాశం ఉంది. దీని ధర దాదాపు రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్)గా ఉండొచ్చు. కాగా, "ఆక్టేవియా ఆర్ఎస్"ను అక్టోబర్ 2025లో రూ. 49.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో విడుదల చేశారు.

## కొక్కొండ గ్రామంలో SIR స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పైన అవగాహన కార్యక్రమం



**ఎల్లారెడ్డి జూన్ 23:** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొక్కొండ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జీపీఓ రాములు అధికారి పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. అధికారి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి, ఓటరు నమోదు మరియు సవరణలపై సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి

**శామీర్ పేట, జూన్ 23 :** విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని అలియాబాద్, లాల్ గడి మలక్ పేట రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తనమేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్న రకాలైన అర్ ఎన్ అర్ 15048, బీ పీ టీ, హెచ్ ఎం టీ, జైశ్రీరామ్, బీ ఎన్ ఎం 1638 రకాలను అధికారుల సూచనల మేరకు వేసుకోవాలని తెలిపారు. వరి, కూరగాయలు, కందులు విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డి ఏ పి ఈ మేళాలో అందుబాటులో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేళా ఈ నెల 30వ తేదీ వరకు రైతులకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ జశ్వంత్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్రాంరెడ్డి, డిహెచ్ఎస్ఓ శ్రీధర్, ఎల్డీఎం శివప్రసాద్, సీడ్ కార్పొరేషన్ డిఎం అతుల్ జైన్, వ్యవసాయ అధికారి రమేష్, ఏ ఈ ఓ లు శ్రీనాథ్, సుధీర్, రైతులు సంజీవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి శంకర్ గౌడ్, వెంకట్రాంరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్‌కు నూతన ఎఫ్ఆర్‌వోగా శంకర్




**ఖానాపూర్ జూన్ 23, జన్నారం:** కవ్వాల్ టైగర్ జోన్ అటవీ డివిజనల్ పరిధిలో నూతన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్‌వో)గా శంకర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి ఇంతియాజ్ విధుల్లో నిర్లక్ష్యం వహించిన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేసినట్లు ఎఫ్‌డీవో రామ్మోహన్ తెలి పారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనం తరం శంకర్ మాట్లాడుతూ అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు అటవుల పరిరక్షణ కోసం సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కట్టుదిట్టమైన చర్యలు చేపడతానని తెలిపారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అటవీ సంపదను కాపాడేందుకు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తామని, అటవీ చట్టాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అటవుల రక్షణను మరింత బలోపేతం చేసి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని శంకర్ వెల్లడించారు. నూతన అధికారిగా ఆయన నియామకంతో అటవీ సంరక్షణ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బస్వాపూర్‌లో రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**భిక్నూర్ జూన్ 23 :** మండలంలోని బస్వాపూర్ ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో రామాయంపేట మండలం క్యాట్రాల గ్రామానికి చెందిన శ్యామయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. భిక్నూర్ మండల కేంద్రంలో పనులు ముగించుకుని తిరిగి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా జైక హోటల్ సమీపాన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు స్పందించి జీఎంఆర్ సిబ్బందికి సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొత్త నరసింహులు



**భిక్నూర్ జూన్ 23 :** వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొత్త నరసింహులు నియామకమయ్యారు. మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన కొత్త నరసింహులు గత కొన్ని ఏళ్లుగా కామారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా కొనసాగారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ అనేక సేవలు చేయడంతో ఆయనను రాష్ట్ర కమిటీ గుర్తించి మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త నరసింహులు మాట్లాడుతూ... తనను గుర్తించి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ కార్మి సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బాల గ్రామసభ నిర్వహణ



**భిక్నూర్ జూన్ 23** మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం బాల గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల అభి వృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, పర్యావరణ పరిరక్షణ, విద్యప్రాము ఖ్యత వంటి అంశాలపై తమ అభిప్రా యాలను వెల్లడించారు. ఈసందర్భంగా సర్పంచ్ కోడూరి సాయగౌడ్ మాట్లాడుతూ, బాల గ్రామసభల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత పెంపొందు తాయని తెలిపారు. విద్యార్థులు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష




**భిక్నూర్ జూన్ 22 :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ ఐదుగురికి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి.చంద్రశేఖర్ సోమవారం ఒక్కొక్కరికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించినట్లు ఎస్.ఐ డి.ఆంజనేయులు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

## అరటి ఆకులపై భోజనం చేయడం రుచికరం, ఆరోగ్యకరం..



అరటి ఆకులపై భోజనం చేయడం అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకున్న పద్ధతిగా చెప్పవచ్చు. పెద్ద ఎత్తున పాత్రలను కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. ఆకులను శుభ్రంగా కడిగి నేరుగా ఉపయోగించవచ్చు. దీంతో పెద్ద కార్యక్రమాల్లో కూడా ఖర్చును తగ్గించుకోవచ్చు. పర్యావరణ పరిరక్షణ పరంగా కూడా అరటి ఆకులు ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి. ప్లాస్టిక్ డిస్పోజబుల్ ప్లేట్లతో పోలిస్తే ఇవి పూర్తిగా సహజసిద్ధంగా కరిగిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హాని కలిగిస్తుండగా, అరటి ఆకులు ఎలాంటి కాలుష్యాన్ని సృష్టించవు. అంతేకాకుండా పాత్రలు కడగడానికి ఉపయోగించే రసాయనాల అవసరం కూడా తగ్గుతుంది.

అరటి ఆకుపై భోజనం చేయడం భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో పండుగలు, శుభకార్యాలు, కుటుంబ వేడుకల సమయంలో అరటి ఆకులపై ఆహారం వడ్డించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇది కేవలం సంప్రదాయం మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇప్పటికీ ఓనమ్ సద్య వంటి ప్రత్యేక విందులను అరటి ఆకులపై వడ్డించే పద్ధతి కొనసాగుతోంది. అరటి ఆకుల్లో సహజంగా పాలీఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గ్రీన్ టీతోపాటు అనేక మొక్కల ఆధారిత ఆహారాల్లో కనిపించే పోషక పదార్థాలు. వేడి ఆహారాన్ని అరటి ఆకుపై వడ్డించినప్పుడు ఈ పాలీఫినాల్స్ కొంతమేర ఆహారంలోకి చేరే అవకాశం ఉందని భావిస్తారు. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడటంతోపాటు జీవనశైలి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.

**పర్యావరణ హితం..**

**ప్రత్యేక రుచి, పరిశుభ్రత..**

పరిశుభ్రత పరంగా కూడా అరటి ఆకులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. సాధారణ పాత్రలను సబ్బుతో కడిగిన తర్వాత కూడా కొన్నిసార్లు రసాయన అవశేషాలు మిగిలిపోయే మిగిలిపోయే అవకాశం ఉంటుంది. అయితే అరటి ఆకులను అయితే అరటి ఆకులను నీటితో శుభ్రం చేసిన తర్వాత నేరుగా ఉపయోగించవచ్చు. వీటి ఉపరితలంపై ఉండే సహజమైన మైనపు పొర దుమ్ము, ధూళి సులభంగా అంటకుండా చేస్తుంది. అంతేకాకుండా అరటి ఆకులపై వడ్డించిన ఆహారానికి స్వల్పమైన సహజ సువాసన, ప్రత్యేక రుచి కూడా వస్తుంది. రుచి కూడా వస్తుంది. అందువల్ల భోజనం మరింత రుచికరంగా అనిపిస్తుంది. ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయం వంటి అనేక అంశాలను కలగలిపిన అరటి ఆకుపై భోజనం చేసే పద్ధతి ఇప్పటికీ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకతను నిలబెట్టుకుంటోంది.

## ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తింటే ఎన్నో లాభాలు.. ఏయే ఆహారాలు మేలు చేస్తాయంటే..



బరువు తగ్గాలనుకునే వారికి అధిక ప్రోటీన్ ఆహారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం ఆకలిని తగ్గించడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అంతేకాకుండా శరీరం రోజులో ఖర్చు చేసే కేలరీల సంఖ్యను పెంచడంలోనూ సహాయపడుతుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు తగ్గి కండరాల దృఢత్వం పెరుగుతుంది. ముఖ్యంగా దీర్ఘకాలం పాటు అధిక ప్రోటీన్ ఆహారాన్ని కొనసాగించే వారిలో తిరిగి బరువు పెరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వే ప్రోటీన్ బరువు తగ్గడంలో ప్రముఖ పాత్ర పోషించే ప్రోటీన్లలో ఒకటి. పాల నుంచి లభించే ఈ ప్రోటీన్ త్వరగా కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఇతర ప్రోటీన్ మూలాలతో పోలిస్తే ఆకలిని సమర్థంగా నియంత్రిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అలాగే శరీర నిర్మాణాన్ని మెరుగుపరచడంలోనూ ఇది సహాయపడుతుంది.

**బరువు తగ్గడంలో..**

ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు కూడా బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుడ్లు, చికెన్, చేపలు, పాలు, పనీర్, చీజ్, పప్పుధాన్యాలు, క్వినోవా, నట్స్ వంటి ఆహారాలు ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేసి రోజంతా అనవసరంగా తినాలనే కోరికను తగ్గిస్తాయి. సోయా ప్రోటీన్ కూడా బరువు నియంత్రణలో సహాయపడే మొక్కల ఆధారిత ప్రోటీన్‌గా గుర్తింపు పొందింది. సోయాబీన్స్ నుంచి తయారయ్యే ఈ ప్రోటీన్‌లో శరీరానికి అవసరమైన ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అయితే బరువు తగ్గడంలో దీని ప్రభావాన్ని పూర్తిగా నిర్ధారించే బలమైన శాస్త్రీయ ఆధారాలు ఇంకా పరిమితంగానే ఉన్నాయి. కేసిన్ ప్రోటీన్ కూడా పాల నుంచే లభించే మరో ముఖ్యమైన ప్రోటీన్. ఇది నెమ్మదిగా జీర్ణమవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల తరచూ ఆకలి వేయకుండా ఉండటంతో బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**ఆకలి నియంత్రణకు..**

బఠానీ ప్రోటీన్ లేదా పీ ప్రోటీన్‌లో కూడా శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి తృప్తి భావనను పెంచి ఎక్కువసేపు ఆకలిని నియంత్రిస్తాయి. అలాగే శరీర నిర్మాణాన్ని మెరుగుపరచడంలోనూ కొంత మేర ప్రయోజనం కలిగిస్తాయి. రైస్ ప్రోటీన్ మరో మొక్కల ఆధారిత ప్రోటీన్. ఇందులో అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలు లేకపోయినా, సాధారణంగా పీ ప్రోటీన్‌తో కలిపి ఉపయోగిస్తారు. ఇది శరీరంలోని కొవ్వును తగ్గించి కండరాల పరిమాణాన్ని పెంచడంలో తోడ్పడుతుంది. హెంప్ ప్రోటీన్‌లో ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు, పీచుపదార్థం సమృద్ధిగా ఉంటాయి. అయితే ఇందులో అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలు లేకపోవడం వల్ల దీనిని పూర్తి ప్రోటీన్‌గా పరిగణించరు. అయినప్పటికీ సమతుల ఆహారంలో భాగంగా తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రోటీన్ మాత్రమే కాదు..**

బోన్ బ్రోత్ ప్రోటీన్ జంతువుల ఎముకలను నీటిలో మరిగించడం ద్వారా తయారవుతుంది. ఈ ప్రక్రియలో ఎముకలలోని కొన్ని పోషకాలు ద్రవంలోకి వస్తాయి. అయితే ఇది కూడా పూర్తి ప్రోటీన్ కాదు. అయినప్పటికీ కొందరు దీనిని ప్రోటీన్ సప్లిమెంట్‌గా వినియోగిస్తారు. అయితే బరువు తగ్గడానికి కేవలం ప్రోటీన్ మాత్రమే సరిపోదు. సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, తగినంత నిద్ర, ఆరోగ్యకర జీవనశైలి కూడా సమానంగా అవసరం. అధిక ప్రోటీన్ ఆహారం తీసుకునే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

బరువు తగ్గాలనుకునే వారికి అధిక ప్రోటీన్ ఆహారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తు న్నాయి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం ఆకలిని తగ్గించడమే కాకుండా ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అంతేకాకుండా శరీరం రోజులో ఖర్చు చేసే కేలరీల సంఖ్యను పెంచడంలోనూ సహాయ పడుతుంది. దీని వల్ల శరీరంలోని కొవ్వు తగ్గి కండరాల దృఢత్వం పెరుగుతుంది. ముఖ్యంగా దీర్ఘకాలం పాటు అధిక ప్రోటీన్ ఆహారాన్ని కొనసాగించే వారిలో తిరిగి బరువు పెరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని పరి శోధనలు చెబుతున్నాయి. వే ప్రోటీన్ బరువు తగ్గడంలో ప్రముఖ పాత్ర పోషించే ప్రోటీన్లలో ఒకటి. పాల నుంచి లభించే ఈ ప్రోటీన్ త్వరగా కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఇతర ప్రోటీన్ మూలాలతో పోలిస్తే ఆకలిని సమర్థంగా నియంత్రిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తు న్నాయి. అలాగే శరీర నిర్మాణాన్ని మెరుగు పరచడంలోనూ ఇది సహాయపడుతుంది. శరీర నిర్మాణాన్ని మెరుగు పరచడంలోనూ కొంత మేర ప్రయోజనం కలిగిస్తాయి. రైస్ ప్రోటీన్ మరో మొక్కల ఆధారిత ప్రోటీన్. ఇందులో అన్ని అవసరమైన అమైనో ఆమ్లాలు లేకపోయినా, సాధారణంగా పీ ప్రోటీన్‌తో కలిపి ఉపయోగి స్తారు. ఇది శరీరంలోని కొవ్వును తగ్గించి కండ రాల పరిమాణాన్ని పెంచడంలో తోడ్పడు తుంది. హెంప్ ప్రోటీన్‌లో ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు, పీచుపదార్థం సమృద్ధిగా ఉంటాయి. అయితే ఇందులో అన్ని అవసం˘మైన అమైనో ఆమ్లాలు లేకపోవడం వల్ల దీనిని పూర్తి ప్రోటీన్‌గా పరిగణించరు. అయినప్పటికీ సమతుల ఆహారంలో భాగంగా తీసుకుంటే ప్రయోజనక ˘రంగా ఉంటుంది. ప్రోటీన్ అధి కంగా ఉండే ఆహారాలు కూడా బరువు తగ్గడం లో కీలక పాత్ర పోషిస్తాయి. గుడ్లు, చికెన్, చేపలు, పాలు, పనీర్, చీజ్, పప్పు ధాన్యాలు, క్వినోవా, నట్స్ వంటి ఆహారాలు ఎక్కువసేపు ఆకలి వేయ కుండా చేసి రోజంతా అనవసరంగా తినాలనే కోరికను తగ్గిస్తాయి. సోయా ప్రోటీన్ కూడా బరువు నియంత్రణలో సహాయపడే మొక్కల ఆధారిత ప్రోటీన్‌గా గుర్తింపు పొందింది. సోయాబీన్స్ నుంచి తయారయ్యే ఈ ప్రోటీన్‌లో శరీరానికి అవసరమైన ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి.

బుధవారం, జూన్ 24, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

# ఎస్ఐఆర్‌పై మైనారిటీలు ఆందోళన అపోహలను వీడండి

**బిజెపి మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్**

**కరీంనగర్ :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (Special Intensive Revision - SIR) ప్రక్రియపై మైనారిటీ వర్గాల్లో ఉన్న అపోహలను వీడాలని బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జన సంగ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ముజీబ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే రాజ్యాంగాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఈనెల 25 నుండి ప్రారంభం కాబోతున్న ఎస్ ఐ ఆర్ విషయంలో మైనార్టీ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు ఒత్తిడికి గురికావద్దన్నారు. ఈ విషయంలో అనవసరమైన భయాందోళనలకు లోనుకావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అక్రమ ఓట్ల తొలగింపు ప్రక్రియ లో ముఖ్యంగా పరాయి దేశాల నుంచి వచ్చి, అక్రమంగా భారత దేశంలో ఓటు హక్కు పొందిన వారిని గుర్తించి, అటువంటి అక్రమ ఓట్లను తొలగించే అవకాశం మాత్రమే ఈ ప్రక్రియలో ఉందని ఆయన వివరించారు. దీనివల్ల భారతీయ పౌరులైన వారికి ఎటువంటి ఇబ్బంది కలగదన్నారు. ఎస్ ఐ ఆర్ అనేది ప్రతి 20 ఏళ్లకు ఒకసారి దేశవ్యాప్తంగా జరిగే సాధారణ ప్రక్రియ అని, దీనిని కేవలం పరిపాలనా పరమైన చర్యగా చూడాలని ఆయన సూచించారు. ఇది రాజకీయ కోణంలో చేసేది కాదని ఆయన స్పష్టం చేశారు. దేశ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ఉంచేందుకు, అర్హులైన వారికే ఓటు హక్కు ఉండేలా చూడటానికి ఈ రివిజన్ చేపడుతున్నట్లు




తెలిపారు. ఇది ఏ ఒక్క వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్నది కాదని, కేవలం నిబంధనల మేరకు అక్రమ ఓట్లను తొలగించి, జాబితాను సరిచేసే ప్రక్రియ మాత్రమేనన్నారు. వదంతులను నమ్మవద్దని, వాస్తవాలను గ్రహించాలని ఆయన మైనారిటీ సోదరులకు విజ్ఞప్తి చేశారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం

- **కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యం నెరవేరే సమయం ఆసన్నమైంది**

**కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్, బోయినపల్లి ప్రవీణ్ రావు**



**కరీంనగర్:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అక్షరాలా నెరవేరుస్తోందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు ముందు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు ఆయన చేసిన కృషిని, త్యాగాలను ప్రవీణ్ రావు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఏక్ భారత్ -శ్రేష్ఠ భారత్ దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించామని తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన మార్గంలోనే దేశాభివృద్ధి జరుగు తోందన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, దేశంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రవీణ్ రావు జోస్యం చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతితో నిండిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరి స్తున్నారని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సామాన్యులకు అందుతున్న తీరును చూసి, ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనను చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తిపోతున్నాయన్నారు.

# జ్యువెలరీ షాపు దోపిడీ దొంగలను పట్టుకున్న పోలీసు కమిషనర్‌కు ఎంఐఎం నేతల సన్మానం

**కరీంనగర్, జూన్ 23:** కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షోరూంలో మే 3న జరిగిన సంచలన సాయుధ దోపిడీ కేసులో ముఖ్య నిందితుడితో పాటు, కరుడుగట్టిన మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి కీలకమైన ఆధారాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ను, పోలీసు కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, పూల






బొకేను అందించి, శాలువా తో సన్మానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ..ఈకేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, దేశంలో వివిధ రాష్ట్రాల లో పెద్ద పెద్ద దోపిడీలు చేసి, పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న కరుడుగట్టిన నిందితులను, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, మెరుగైన నెట్వర్క్ తో చాకచక్యంగా పట్టుకొని, విమర్శకుల నోర్లు మూయించి, తెలంగాణ పోలీసు బెటర్ పోలీసు అనేట్లు, కరీంనగర్ పేరును దేశం గర్వించే స్థాయిలో, వన్నె తెచ్చిన పోలీసు కమిషనర్ గౌష్ ఆలం సేవలు ప్రశంసనీయమని అభినందించారు. నేరస్థులకు పాలిట సింహస్వప్నంలా మారి, నేర రహిత సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావడం, ఇలాంటి నిజాయితీ గల మంచి అధికారి కరీంనగర్ లో సేవలను అందించడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కో కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు ఆరిఫ్ అహ్మద్, అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, లింగంపల్లి శ్రీను, కంటెస్టెడ్ కార్పొరేటర్లు సురేశ్, వాజిద్ అలీఖాన్, అబ్దుల్ గఫ్ఫార్, అబ్దుల్లా ఆసిమ్, నాయకులు ఫసియుద్దీన్ ఖాలీద్, ఎంఏ సలీం, ఖమరొద్దీన్ షబ్బీర్, అబ్దుల్లా ఖాన్, మేరాజ్, ఇలియాజ్, అల్మాస్ హంజ, యునూస్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆవేదన వ్యక్తం చేసిన వైద్యుల అంజన్ కుమార్

- **ఎస్ఐఆర్‌పై ప్రతి బూత్‌లో ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలకు అవగాహన ఉండాలి -పత్యేక సమావేశంలో పార్టీ శ్రేణులకు సూచించిన వైద్యుల అంజన్ కుమార్**



**కరీంనగర్ :** ఏఐసీసీ ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచన మేరకు నీట్ అక్రమాలు, విద్యార్థి, యువత సమస్యలపై కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు నేడు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి డీసీసీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా



వైద్యుల అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం చెలగాటమాడుతోంది. నీట్ యూజీ-2026 పరీక్షలో పేపర్ లీకేజీ, గ్రేస్ మార్కుల కుంభకోణం, ఒకే సెంటర్‌లో 6-7 మందికి 720కి 720 మార్కులు రావడం ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. చీూా పూర్తిగా విఫలమైంది. ఇది కేవలం పరీక్ష కాదు, పేద, మధ్యతరగతి విద్యార్థుల కలలను అమ్ముకునే దందా అని ధ్వజమెత్తారు. తెలంగాణ నుండి లక్షలాది మంది విద్యార్థులు నీట్ రాశారు. వారిలో చాలా మంది పగలనక రాత్రనక కష్టపడి చదివారు. కానీ పేపర్ లీకేజీ మాఫియా వల్ల మన బిడ్డలకు అన్యాయం జరిగింది. డబ్బున్న వాళ్లు సీట్లు కొనుక్కుంటుంటే, ప్రతిభ ఉన్న పేద విద్యార్థి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు అని ప్రశ్నించారు. నీట్-2026 పరీక్షను వెంటనే రద్దు చేసి, తిరిగి నిర్వహించాలి. పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్టింగ్ జడ్జితో సిబిఐ విచారణ జరిపించాలి. NTAని రద్దు చేసి, పరీక్షల నిర్వహణకు కొత్త పారదర్శక వ్యవస్థను తీసుకురావాలి. నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల పక్షాన నిలబడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం. మన రాష్ట్ర విద్యార్థుల ఒక్క సీటు కూడా పోనివ్వం అని భరోసా ఇచ్చారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో 10 ఏళ్లు బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్‌కు నీట్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదు. విద్యార్థుల ఉసురు ఊరికే పోదు అని బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలపై విరుచుకుపడ్డారు.

**కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశం**

పత్రిక విలేకరుల సమావేశం అనంతరం కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులతో వైద్యులు అంజన్ కుమార్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ 2 నియామక ప్రక్రియ వేగవంతం వారి విధివిధానాలను తదితర అంశాలపై సభ్యులకు వివరించడం జరిగింది, ఎస్ ఐ ఆర్ పై 10 డివిజనులకు ఒక నాయకుడిని బాధ్యులుగా నియమించడం జరుగుతుందని వీరు ఆ డివిజన్ల లోని ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారని బూత్ లెవెల్ ఏజెంట్లకు సాంకేతిక మరియు ఇతర సమస్యలు ఉంటే వారికి పరిష్కార మార్గాలు చూపిస్తారని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు శ్రీమతి గంట కళ్యాణి శ్రీనివాస్, కాంతార జగన్ రెడ్డి, ఆకుల నందిని ఉదయ్, కాంగ్రెస్ నాయకులు హాజీ భాయ్, కపిల్ మాధవ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, కంకణాల అనిల్ కుమార్, వీర దేవేందర్ పటేల్, సందీప్, గడ్డం శ్రీరాములు, ఇమ్రాన్ ఘని, మాలోతు మహాలక్ష్మి, స్వప్న, మహమ్మద్ ఇమ్రాన్, పెంట శేఖర్, మహమ్మద్ వసీం, సిరిపురం మనోజ్ కుమార్, మొహమ్మద్ నయీమ్, సత్తినేని శ్రీకాంత్, రోళ్ళ సతీష్, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్లను కలిసిన బీజేపీ నాయకులు

**నెల్లూరు :** గూడూరు ఆర్డీఓగా, మున్సిపల్ కమీషనర్లుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అరుణ కుమారి, మల్లికార్జునరావు లను మంగళవారం గూడూరు అర్బన్ మండల బీజేపీ అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాద´పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఆర్డీఓ కు గూడూరు రెవెన్యూ డివిజన్ లో నెలల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని ఆ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని గూడూరు అర్బన్ మండల బీజేపీ ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు. అదేవిధంగా గూడూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావును మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వారిలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు శివాలయం చైర్మన్ బాలకృష్ణ






నాయుడు, ఓబీసీ అధ్యక్షులు నగర ఉపాధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్ యాదవ్ నగర కార్యదర్శి కె భార్గవ్ చౌదరి, తాటిపర్తి రమేష్, తదితరులు ఉన్నారు.

# నేటి నుండి భక్తుల కొంగు బంగారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- **నేటి నుంచి జూలై 4 వరకు ఆధ్యాత్మిక శోభ**
- **బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి చేశామని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరిన ఆలయ చైర్మన్ శ్రీకంటి రామమోహన్‌రావు**




**నెల్లూరు :** గూడూరు పట్టణంలోని రాజావీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి 28వ వార్షిక బ్రహ్మోత్స వాలు నేడు జూన్ 24 నుంచి జులై 4 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలక మండలి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, రంగురంగుల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా, ఈ పది రోజుల ఉత్సవాల్లో భాగంగా 24న అంకురారోపణముతో ప్రారంభమై, 25న ధ్వజారోహణం, 29న గరుడసేవ, 30న తిరుకల్యాణోత్సవం మరియు గజవాహనం, జులై 1న రథోత్సవం, 3న చక్రస్నానం, ధ్వజావరోహణము వంటి ప్రధాన కార్యక్రమాలతో పాటు, చివరి రోజున లక్ష తులసి పూజ, పుష్పయాగోత్సవంతో వేడుకలు ముగియనున్నాయి. ఈ పది రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని, పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు ఆలయ చైర్మన్ శ్రీకంటి రామమోహన్ రావు పేర్కొన్నారు. ఈ అపురూప వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాటిమాటికీ కడుపు నొప్పి అంటున్నారా?

**పిల్లల పెంపకం**

పిల్లలకు కడుపునొప్పి సమస్య సాధారణమే. కానీ, కొంతమంది పిల్లల్లో ఈ సమస్య పొద్దున ఉంటుంది. మధ్యాహ్నానికి పోతుంది. రాత్రి పడుకునే ముందు మళ్లీ ఉంటుంది. అంతలోనే తగ్గిందంటారు. కాసేపటికి మళ్లీ నొప్పి అంటారు. ఇదంతా బడి తప్పించుకోవడానికని పెద్దలు అపార్థం చేసుకుంటారు. నిజంగానే నొప్పి ఉందా? నటిస్తున్నారా? అని తల్లిదండ్రులకు సందేహం వస్తే వాళ్లకు నొప్పి ఎలా వస్తుంది? ఎప్పుడు వస్తుంది? ఎక్కడ నొప్పి ఉందంటున్నారో తెలుసుకోవాలి. నెలలో నాలుగు సార్లు కడుపులో నొప్పి ఉందని, రెండు నెలలుపాటు వరుసగా ఈ సమస్య ఉందని ఫిర్యాదు చేస్తే వాళ్లకు రికరెంట్ అబ్డామినల్ పెయిన్ (ఫంక్షనల్ అబ్డామినల్ పెయిన్) సమస్య ఉందని అర్థం చేసుకోవాలి. ఈ నొప్పి బొడ్డు చుట్టూ, పొట్టంతా, పొట్టలో అనేక వైపుల నుంచి ఉంటుంది. ఇది సీరియస్ సమస్య కాదు. ఐదు నుంచి తొమ్మిదేళ్ల మధ్య వయసు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ నొప్పి వల్ల అసౌకర్యంగా ఉంటుంది. కడుపులో కొద్దిగా వికారం కలుగుతుంది. అలసిపోయినట్టుగా కనిపిస్తారు. తలనొప్పి ఉంటుంది. తెల్లగా మారిపోతారు. పెరుగుదల సాధారణంగానే ఉంటుంది. పిల్లలు చెబితే అబద్ధం అనుకోకుండా వాళ్ల సమస్యను పేరెంట్స్, టీచర్స్ అర్థం చేసుకోవాలి. ఇలాంటి కడుపునొప్పికి జీర్ణ వ్యవస్థలో నిర్మాణపరమైన లోపాలు, సమస్యలు ఉండవు. తరచుగా నొప్పి ఎందుకు వస్తుందంటే పొట్టలో అనేక నరాలు ఉంటాయి. ఇవి మెదడుని పేగుతో



అనుసంధానిస్తాయి. పిల్లలు ఉన్నట్టుండి ఒత్తిడి, ఆందోళనకు గురయ్యారంటే.. ఈ నరాల స్పందనల వల్ల నొప్పి కలగడం వల్ల కూడా కావొచ్చు! పిల్లలు మంచిగానే ఉండి హఠాత్తుగా నొప్పి ఉందని ఫిర్యాదు చేస్తే తల్లిదండ్రులు, స్కూల్లో ఆ పిల్లలకు ఏవన్నా సమస్యలున్నాయేమో తెలుసుకోవాలి.

# సచిన్ రికార్డుకు ఎసరు పెట్టిన జో రూట్

ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్ లో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. లండన్ నైట్‌క్లబ్ వివాదం వల్ల బెన్ స్టోక్స్ టీమ్‌కు దూరం అవ్వడంతో జో రూట్ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. ఓవల్ మైదానంలో న్యూజిలాండ్‌తో జరిగిన సెండ్ టెస్ట్ మ్యాచ్ లో కెప్టెన్సీ ప్రెజర్ ఉన్నప్పటికీ రూట్ బ్యాటింగ్‌లో రెచ్చిపోయాడు. ఈ మ్యాచ్ లో 46, 77 రన్స్ స్కోర్ చేయడం ద్వారా టెస్ట్ క్రికెట్ హిస్టరీలోనే సచిన్ టెండూల్కర్ తర్వాత 14,000 రన్స్ మార్కును దాటిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ క్రియేట్ చేశాడు. దీంతో క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒకే ఒక ఇంట్రెస్టింగ్ డిస్కషన్ నడుస్తోంది. సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 15,921 రన్స్ ఆల్ టైమ్ రికార్డును జో రూట్ బ్రేక్ చేయగలడా, అసలు ఆ రేర్ మైలురాయిని ఎప్పుడు అందుకుంటాడు అనే క్వశ్చన్ హాట్ టాపిక్‌గా మారింది. సచిన్ టెండూల్కర్ 2013 లో రిటైర్ అయినప్పుడు అతని 15,921 రన్స్ రికార్డ్ ఎవరూ బ్రేక్ చేయలేరని అందరూ అనుకున్నారు. అలిస్టర్ కుక్, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్ లాంటి స్టార్స్ ట్రై చేసినా సచిన్ రికార్డుకు చాలా దూరంలోనే ఆగిపోయారు. ఒకప్పుడు ఈ రేసులో లేని జో రూట్, 2021 సంవత్సరం నుంచి తన ఆటతీరును కంప్లీట్‌గా మార్చేశాడు. 2021 లో అతను ఏకంగా 61 యావరేజ్‌తో 1,708 రన్స్ చేసి తన కెరీర్ లోనే బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఆ తర్వాత నుంచి రూట్ సెంచరీల కన్వర్షన్ రేట్ డబుల్ అయింది. కెరీర్ ఫస్ట్ ఫేజ్ లో ప్రతీ 6 మ్యాచులకు ఒక సెంచరీ కొట్టిన రూట్, లాస్ట్ ఐదేళ్లలో ప్రతీ 3.5 మ్యాచులకే ఒక సెంచరీ బాదుతున్నాడు. ఈ మైండ్ బ్లోయింగ్ కన్సిస్టెన్సీ వల్లే సచిన్ రికార్డును రూట్ బ్రేక్ చేయడం ఇంపాజిబుల్ కాదు, అది కేవలం టైమ్ ఫ్యాక్టర్ మాత్రమే అని అనలిస్టులు చెప్తున్నారు. ఓవల్ టెస్ట్ ముగిసేసరికి జో రూట్ కెరీర్ టోటల్ 14,075 రన్స్ కు చేరింది. సచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేయాలంటే రూట్ ఇంకా 1,846 రన్స్ చేయాల్సి ఉంటుంది. రూట్ ఉన్న ప్రెజెంట్ ఫామ్ ప్రకారం చూస్తే మరో 25 టెస్ట్ మ్యాచ్‌లు లేదా 42 ఇన్నింగ్స్ ఆడితే ఈ రన్స్ ఈజీగా వచ్చేస్తాయి. అయితే ఇంగ్లాండ్ రాబోయే క్రికెట్ షెడ్యూల్ మునుపటి కంటే కాస్త తక్కువగా ఉంది. న్యూజిలాండ్ సిరీస్ తర్వాత ఆగస్టులో పాకిస్తాన్‌తో హోమ్ సిరీస్, ఆ తర్వాత సౌతాఫ్రికా టూర్ ఉన్నాయి. ఇక 2027 లో బంగ్లాదేశ్ సిరీస్, ఆస్ట్రేలియాతో 150వ యానివర్సరీ చారిత్రాత్మక టెస్ట్, ఆపై ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే ప్రెజెంట్ డబ్ల్యూటీసీ సైకిల్ ముగిసేసరికి రూట్ సచిన్ రికార్డును దాటడం కష్టమే కావచ్చు. ప్రస్తుత ప్రొజెక్ట్ ప్రకారం, జో రూట్ ఈ వరల్డ్ రికార్డును బ్రేక్ చేసే గోల్డెన్ ఛాన్స్ 2028 స్టార్టింగ్‌లో జరిగే ఇండియా టూర్ లో వచ్చే అవకాశం ఉంది. అప్పటికి రూట్ ఏజ్ 38 ఇయర్స్ కి చేరుకుంటుంది. సచిన్ టెండూల్కర్ తన లాస్ట్ టెస్ట్ మ్యాచ్ ఆడిన ముంబైలోని వాంఖెడే స్టేడియంలోనే జో రూట్ ఈ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేస్తే క్రికెట్ హిస్టరీలోనే అది ఒక బిగ్గెస్ట్ పోయెటిక్ మూమెంట్ అవుతుంది. వయసు పైబడుతున్నా రూట్ ఫిట్‌నెస్, డ్యూరబిలిటీ అద్భుతంగా ఉన్నాయి. ఒకప్పుడు ఇంపాజిబుల్ అనుకున్న సచిన్ రికార్డు పర్వతాన్ని జో రూట్ తన ప్రతీ ఇన్నింగ్స్ తో కరిగిస్తూ సంచలనం సృష్టిస్తున్నాడు.



# తీవ్ర భావోద్వేగానికి గురైన వైభవ్ సూర్యవంశీ



ఇండియా క్రికెట్ హిస్టరీలో సరికొత్త సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఇంటర్నేషనల్ కెరీర్ లో బిగ్గెస్ట్ మైలురాయిని అందుకున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే సీనియర్ టీ20 స్క్వాడ్‌కు అజిత్ అగార్కర్ సెలెక్షన్ కమిటీ వైభవ్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. జూన్ 26 నుంచి ఐర్లాండ్ సిరీస్ స్టార్ట్ అవ్వబోతుండగా, హోటల్ రూమ్‌లో వైభవ్‌కు టీమిండియా అఫీషియల్ జెర్సీని అందజేశారు. దీనికి సంబంధించిన ఎమోషనల్ వీడియోను బీసీసీఐ తన అఫీషియల్ హ్యాండిల్‌లో షేర్ చేసింది. టీమ్ ప్రసిద్ధ త్రోడౌన్ స్పెషలిస్ట్ రఘు స్వయంగా వైభవ్ రూమ్‌కు వెళ్లి కిట్ బాక్స్ ఇచ్చాడు. రఘును చూడగానే వైభవ్ ఎంతో వినయంగా అతని పాదాలకు నమస్కరించి బ్లెస్సింగ్స్ తీసుకోవడం ఫ్యాన్స్ మనసులను గెలుచుకుంది. జెర్సీని చేతిలోకి తీసుకున్న తర్వాత వైభవ్ సూర్యవంశీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. "నిజంగా ఈ అనుభూతిని చెప్పడానికి మాటలు రావడం లేదు. ఏ కల కోసమైతే నేను ఫస్ట్ డే బ్యాట్ పట్టుకుని ప్రాక్టీస్ కోసం క్రికెట్ గ్రౌండ్‌కు వెళ్లానో, ఆ డ్రీమ్ ఈరోజు నెరవేరింది. నా లైఫ్ లో మోస్ట్ ఇంపార్టెంట్ స్టెప్ కంప్లీట్ అయింది. ఇది ఒక కలలా అనిపిస్తోంది. ఆ బ్లూ టీషర్ట్ పై నా పేరు చూడగానే ముఖంలో నవ్వు ఆపుకోలేకపోయా. కొన్నిసార్లు మనం అస్సలు ఊహించని అద్భుతాలు మన లైఫ్ లో జరుగుతాయి,

# గాయంతో టీ20 జట్టు నుంచి నితీశ్ ఔట్..!



ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తర్వాత ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తొడ కండరాల గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. కాగా, నితీశ్ స్థానంలో యువ ప్లేయర్ సూర్యాంశ్ షెడ్గెను బీసీసీఐ మంగళవారం జట్టులోకి ఎంపిక చేసింది. జూన్ 26, 28 తేదీల్లో ఐర్లాండ్‌తో , జులై 1 నుంచి ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. అఫ్ఘానిస్థాన్‌తో వన్డే సిరీస్ ముగిసింది. భారత జట్టు త్వరలో ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఇందులో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగనుంది. జూన్ 26, జూన్ 28 తేదీల్లో ఐర్లాండ్ వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే బీసీసీఐ.. టీమిండియా జట్టును ఎంపిక చేసింది. కానీ మ్యాచ్‌లకు మూడు రోజుల ముందు టీమిండియాకు షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి గాయం కారణంగా ఈ సిరీస్‌లకు దూరమయ్యాడు. ఇప్పటికే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టీ20 జట్టు నుంచి వైదొలగగా.. తాజాగా తొడ కండరాల గాయం కారణంగా ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో టీ20 సిరీస్‌కు అతడు అందుబాటులో ఉండడని బీసీసీఐ తెలిపింది. దీంతో ఈ సిరీస్‌లుకు నితీశ్ ప్లేసులో బీసీసీఐ సూర్యాంశ్ షెడ్గెను ఎంపిక చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతూ.. నితీశ్ రెడ్డి గాయపడ్డాడు. నిజానికి నితీశ్‌కు చిన్నదెబ్బే తగిలిందని అంతా భావించారు. కానీ ఎమ్మారైలో అసలు విషయం తెలిసింది. తొడ కండరాలకు గాయమైందని.. అతడు కోలుకునేందుకు నాలుగు వారాల టైమ్ పడుతుందని సమాచారం. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు భారత జట్టు ఇదే:శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ, సూర్యాంశ్ షెడ్గె.

# పద్మశ్రీ అవార్డు అందుకున్న రోహిత్ శర్మ



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును అందుకున్నాడు. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల పురస్కార కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అత్యున్నత పురస్కారాన్ని హిట్ మ్యాన్ స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువు కేంద్ర మంత్రులు, ప్రముఖులు, అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. రోహిత్ శర్మ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా రోహిత్ శర్మ అవార్డు స్వీకరించే క్రమంలో అతని సతీమణి రితికా సజ్దే సంతోషం వ్యక్తం చేస్తూ కనిపించారు. క్రికెట్‌లో దేశానికి అందించిన సేవలు గానూ రోహిత్ శర్మను ఈ అవార్డు వరించింది. క్రీడా అత్యున్నత పురస్కారమైన ఖేల్ రత్న అవార్డును కూడా రోహిత్ శర్మ ఇప్పటికే అందుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. ఇంగ్లండ్ పర్యటనలో జరిగే వన్డే సిరీస్‌తో రోహిత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు అవార్డులు దక్కాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించగా.. ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు దక్కింది. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.

## వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా

# శ్రీచరణి



భారత స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణి చరిత్ర సృష్టించింది. వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా నిలిచింది. ఈ ఘనతను అందుకున్న తొలి తెలుగు మహిళా క్రికెటర్‌గా శ్రీచరణి గుర్తింపు పొందింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రీచరణి అగ్రస్థానాన్ని అందుకుంది. ఇంగ్లండ్ స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను అధిగమించి ఈ ఫీట్ సాధించింది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో మూడు మ్యాచ్‌లు ఆడిన శ్రీచరణి 10 వికెట్లు పడగొట్టింది. గతేడాది జూన్ 28న ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టిన శ్రీచరణి.. అనతికాలంలోనే వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో శ్రీచరణి 14 వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. భారత సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ మూడు స్థానాలు దిగజారి 8వ ర్యాంకులో నిలిచింది. పాకిస్థాన్‌పై ఐదు వికెట్ల ఘనత సాధించినా.. దీప్తి శర్మ టాప్-5 ప్లేస్ కోల్పోయింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచిన శ్రీచరణిని ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సోషల్ మీడియా వేదికగా శ్రీచరణిపై ప్రశంసల జల్లు కురిపించారు. గతేడాదే శ్రీచరణితో మాట్లాడానని, క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి ఆమె చెప్పిన విషయాలు ఇంకా గుర్తున్నాయని తెలిపారు. ప్రతిభ, పట్టుదల, కఠోర శ్రమ ఉంటే.. ప్రతిఫలం తప్పక లభిస్తుందని చెప్పడానికి శ్రీచరణి నిదర్శనమన్నారు. యావత్ రాష్ట్రం శ్రీచరణిని చూసి గర్విస్తోందని, మరిన్ని రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్‌పై భారీ విజయాలు సాధించిన భారత్.. సౌతాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టు తమ తదుపరి మ్యాచ్‌లను బంగ్లాదేశ్‌తో పాటు పటిష్టమైన ఆస్ట్రేలియాలతో ఆడాల్సి ఉంది. భారత్ సెమీస్ చేరాలంటే.. పటిష్టమైన ఆస్ట్రేలియాను భారత మహిళల జట్టు ఓడించాలి. లేదంటే సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. జూన్ 25న బంగ్లాదేశ్‌తో, జూన్ 28న ఆస్ట్రేలియాతో భారత తమ చివరి లీగ్ మ్యాచ్‌లను ఆడనుంది.

# యశస్వి జైస్వాల్‌పై కన్నేసిన ముంబై ఇండియన్స్



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు తమ జట్లను బలోపేతం చేయడంపై ఫ్రాంచైజీలు దృష్టిసారించాయి. ప్లేయర్స్ ట్రేడింగ్ విండో ఓపెన్ కావడంతో ఫ్రాంచైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం బేరసారాలు మొదలుపెట్టాయి. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ప్లేయర్ స్వాప్ డీల్‌ను పూర్తి చేసుకున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ మాజీ కెప్టెన్ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. అందుకు ప్రతీగా కుల్దీప్ యాదవ్ లక్నో టీమ్‌లోకి వెళ్లిపోయాడు. ఈ స్వాప్ డీల్ విషయాన్ని ఐపీఎల్ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ స్వాప్ డీల్ నేపథ్యంలో మరో బిగ్ డీల్ గురించి సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చ జరుగుతోంది. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ముంబై ఇండియన్స్ కన్నేసినట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు సిద్ధమైన హార్దిక్ పాండ్యా కోసం రాజస్థాన్ రాయల్స్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్లేయర్ ట్రేడ్ విండో ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు ముంబై ఇండియన్స్‌ను రాజస్థాన్ రాయల్స్ సంప్రదించినట్లు ఓ క్రికెట్ వెబ్‌సైట్ పేర్కొంది. అయితే ఇదు అదునుగా భావించిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాకు బదులుగా యశస్వి జైస్వాల్‌ను ఇవ్వాలని కండిషన్ పెట్టినట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్‌ను అడగడంతో రాజస్థాన్ రాయల్స్ పునరాలోచనలో పడినట్లు సమాచారం. మరోవైపు యశస్వి జైస్వాల్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టును వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో యశస్వి జైస్వాల్ అనవసర ఒత్తిడికి గురవుతున్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా వైభవ్ సూర్యవంశీ ధాటికి యశస్వి జైస్వాల్‌కు తగిన గుర్తింపు కూడా దక్కడం లేదు. ఈ క్రమంలోనే వీలైనంత త్వరగా రాజస్థాన్ రాయల్స్‌ను యశస్వి జైస్వాల్ వీడాలని వీరేంద్ర సెహ్వాగ్, అంబటి రాయుడు వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ముంబై ఇండియన్స్‌లోకి వెళ్లే అవకాశం వస్తే యశస్వి జైస్వాల్ కళ్లు మూసుకొని వెళ్తాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టుకే ఆడే యశస్వి జైస్వాల్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌లో చేరితే అతని విలువ రెట్టింపు కానుంది. రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండగా.. హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ జట్టును వీడేందుకు సిద్ధం కావడంతో కొత్త సూపర్ స్టార్‌ను తయారు చేయడంపై ముంబై ఇండియన్స్ ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతోంది. ఈ క్రమంలోనే జైస్వాల్‌కు ముంబై ఇండియన్స్ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న యువ ఆటగాళ్లలో యశస్వి జైస్వాల్‌కు మాత్రమే మూడు ఫార్మాట్లు ఆడగలిగే సత్తా ఉంది.

# మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ సమంత దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కొత్త అధ్యాయం' అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. దీనిపై సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సమంత ప్రగ్నెన్సీ విషయంలో చిరు ఈ కామెంట్ చేశారా అని పలువురు ముచ్చటించుకుంటున్నారు. ఇక జూన్ 19న విడుదలైన 'మా ఇంటి బంగారం' మొదటి రోజునుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ముఖ్యంగా సమంత నటన, భావోద్వేగ సన్నివేశాలు, కుటుంబ నేపథ్యం, యాక్షన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# పెద్ది తరవాత బుచ్చిబాబులో మార్పు

## కొత్త సినిమా కోసం వేగం పెంచాలని నిర్ణయం




టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. దీంతో 'ఉప్పెన' తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. 'పెద్ది' విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ-ప్రొడక్షన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం.

# వరుస సినిమాల తో ప్రభాస్ బిజీ



ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన 'రాజా సాబ్' సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం 'ఫౌజీ' 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి' ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో 'ఫౌజీ' కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్

, ంచినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు 'ప్రభాస్ నామ సంవత్సరం'గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు

# హీరోయిన్లను గౌరవంగా చూపించడంలో లోటు ఉంది



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఇటీవల 'ఓ రోమియో', 'ఓదెల-2' వంటి చిత్రాలతో అలరించిన తమన్నా... స్పెషల్ సాంగ్స్‌లోనూ మాస్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే క్రేజీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నటిస్తోంది. దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో, బాలాజీ టెలిఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సునీల్ గ్రోవర్, శ్వేతా తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 26న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీపై చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్లను కేవలం గ్లామర్ బొమ్మలుగా చూసే విధానం తనకు అస్సలు నచ్చలేదని తమన్నా చాలా ఓపెన్‌గా చెప్పింది. సౌత్ ఇండస్ట్రీలో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుంటుందని, హీరోయిన్లను స్క్రీన్‌పై గౌరవప్రదంగా చూపించే విషయంలో అక్కడ కొంత లోటు కనిపిస్తోందంటూ తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టింది. భారతీయ సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్ అయిన పాటలు, డ్యాన్సులకు చాలా ప్రాధాన్యత ఉంటుందని... ఈ విషయాన్ని తాను కెరీర్ ప్రారంభంలోనే గ్రహించానని తమన్నా తెలిపింది. బాలీవుడ్‌లో కేవలం యాక్టింగ్ మాత్రమే చేసే హీరోయిన్లు కొందరైతే, గ్లామర్ పాత్రలకే పరిమితమయ్యే వాళ్లు మరికొందరు ఉంటారని విశ్లేషించింది. కానీ, కేవలం ఒకే యాంగిల్‌కు పరిమితం కాకుండా... అటు గ్లామర్ చూపిస్తూనే, ఇటు నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేయగలిగిన వారే ఇండస్ట్రీలో సూపర్ స్టార్లుగా ఎదుగుతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.




# విజయ్‌ను అన్ ఫాలో చేసిన త్రిష

కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్- త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది. కొన్నేళ్లుగా విజయ్ పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.

# వారసత్వం ఉన్నా...కష్టపడితేనే ఫలితం

## ప్రేక్షకులు ఊరికే ఆదరిస్తానుకోరాదు -నటుడు రామ్ చరణ్



సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. ప్రేక్షకులు ఎప్పుడూ నటుడి నటను చూసే ఆదరిస్తారని రామ్ చరణ్ అన్నారు. తాజాగా ఆయన 'రిపబ్లిక్ సమ్మిట్'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బిజినెస్ భాషలో చెప్పాలంటే.. 'పెద్ది' సినిమా తన కెరీర్‌కు బెస్ట్ 'స్టార్టప్' లాంటిదని వెల్లడించారు. నా చిన్నప్పుడు దర్శకులు, నిర్మాతలు 'మీ నాన్న కంటే బాగా చేయాలి' అని చెప్పినప్పుడు బాధ్యతగా అనిపించేది. నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. మా నాన్న ఇంట్లో సరదాగా ఉంటారు. మా డైనింగ్ టేబుల్ మీద సినిమా చర్చలు, స్టార్డమ్ ముచ్చట్లు ఎప్పుడూ రానిచ్చేవారు కాదు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల త్వరగా ఒక మంచి వేదిక దొరుకుతుందనేది నిజమే.. కానీ, ప్రేక్షకులు మనల్ని ఎవరి వారసుడు అని చూడరు.. మొదటి సినిమా తర్వాత కేవలం మన కష్టం, నిజాయతీ మాత్రమే చూస్తారు. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఆయన నాకు ఎప్పుడూ నటన పరంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. నన్ను వేలు పట్టి నడిపించలేదు. కానీ క్రమశిక్షణ విషయంలో ఆయనే నాకు స్ఫూర్తి అని చెప్పారు. ఓటీటీల ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. థియేటర్లు, ఓటీటీలు రెండూ ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ముందుకు సాగాలి. 'ఆర్‌ఆర్‌ఆర్' థియేటర్లలో విడుదలైన తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చింది. దానివల్ల పాశ్చాత్య దేశాల ప్రజలకు కూడా సినిమా చేరి, ఆస్కార్ నామినేషన్ వరకు వెళ్లేలా క్రేజ్ పెరిగింది. భారతదేశంలో ఇప్పటికీ ఒక కుటుంబానికి అత్యంత తక్కువ ఖర్చుతో దొరికే వినోదం సినిమానే. థియేటర్లలో పాప్‌కార్న్ ధరలు కాస్త తగ్గితే ఇంకా బాగుంటుంది. సినిమా అనేది ఓ భావోద్వేగం.. అది ఎప్పటికీ అలానే ఉంటుంది. దేశభక్తి కథలకు ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలి. ఒక సినిమా రూ.500 కోట్లు లేదా రూ.800 కోట్లు వసూలు చేస్తోందంటే, దానర్థం దేశంలోని ప్రజలు ఆ కథను తమ సొంత కథగా భావించి ఆదరిస్తున్నారనే. దేశాన్ని ఏకం చేసే ఇలాంటి సినిమాలు రావడం గొప్ప విషయం' అని రామ్ చరణ్ తెలిపారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com